నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
6 ఏప్రిల్
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



# మా గెలుపు మీ చేతుల్లోనే...





**బూత్ స్థాయిలో ప్రతి ఓటర్‌ను కలవండి**

**మంచి మెజార్టీ వచ్చేలా కష్టపడి పని చేయండి**

**ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల**

**క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్‌చార్జ్‌ల ఆత్మీయ సమావేశంలో కూటమి నేతలు దిశా నిర్దేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతి ఓటర్‌ను కలవండి, ఎన్డీయే అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కూటమి నేతలు పిలుపునిచ్చారు. క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్‌చార్జ్‌లతో శుక్రవారం ఒంగోలు నగరంలోని అష్టోనా ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌లతో పాటు ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు అత్యంత కీలకం అన్నారు. జగన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడే ఎన్నికలు అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చినప్పటికీ వైసిపి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నార న్నారు. అందుచేతనే ఈ ప్రభుత్వానికి గద్దె దించాలంటే అన్నీ వర్గాల ప్రజలు ఎన్డీయే కూటమికి అండగా నిలవాలన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బూత్ స్థాయిలో ప్రతి ఓటర్‌ను కలవాలని సూచించారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్రం

మిగతా 3లో

## చంద్రబాబుతోనే రాష్ట్రానికి పూర్వ వైభవం

**సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి**

**అద్దంకి నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్**



బల్లికురవ, మేజర్‌న్యూస్: శుక్రవారం మండలంలోని కొణిదెన గ్రామంలో అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ 7వ రోజు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే13 న జరుగు ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాడు టిడిపి హయాంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రోడ్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణంతో పాటు అనేక మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం ఒక్క తట్టమట్టి కూడా వేయలేదన్నారు, మళ్ళీ రాష్ట్రానికి పూర్వవైభవం రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ఎన్నికలకు ముందు చేయూత పథకం కింద 45 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు రూ. 3 వేల చొప్పున పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక పెన్షన్ కాదు... ఐదేళ్లకు కలిపి రూ. 75,000 ఆర్థికసాయమని మడమ తిప్పాడన్నారు, జగన్ రెడ్డి చేసిన మోసంతో ఒక్కో మహిళకు రూ. 1.05 లక్షల చొప్పున నష్టం

మిగతా 3లో



## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా

**బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి**

**ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిన మార్టూరు నేత తగేడ్త**

మార్టూరు, మేజర్‌న్యూస్: సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజల నమ్మకాన్ని కోల్పోయాడని, రాష్ట్రంలో వైసీపీకి తిరుగుబాటు తప్పదని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మార్టూరుకు చెందిన తగేడ్త ఆంజనేయులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతో పాటు మరో 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి నిలువునా మోసం చేశారన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు

మిగతా 3లో

## ఎన్‌డిఏ కూటమి వాలంటీర్లకు వ్యతిరేకం కాదు

**వారు చేస్తున్న రాజకీయాలకు వ్యతిరేకం**

**ఈసి ఆదేశాల ప్రకారం పెన్షన్ పంపిణీ చేయాలి**

**మీడియా సమావేశంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, మేజర్‌న్యూస్: ఎన్‌డిఏ కూటమి వాలంటీర్లకు వ్యతిరేకం కాదని, వారు చేస్తున్న రాజకీయాలకు వ్యతిరేకం అని దర్శి నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలోని కూటమి ఉమ్మడి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ నిన్న జరిగిన ఎన్నికల ప్రచార ప్రారంభోత్సవానికి విచ్చేసి జయప్రదం చేసిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా ఎన్.డి.ఎ కూటమి వాలంటీర్లకు వ్యతిరేకం కాదని, వారు చేస్తున్న రాజకీయాలకు వ్యతిరేకమని, ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం పెన్షన్లను సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేయాలని పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్.టి.ఆర్ అవ్వ, తాతలు, వికలాంగుల, వితంతువులను ఆదుకోవాలని పెన్షన్ ప్రవేశ పెట్టారని అన్నారు. ప్రజా నాయకులు చంద్రబాబు దానిని రూ.200లు చేసారని, అదే పెన్షన్ మరల 2000కు పెంచటం జరిగిందన్నారు. సంవత్సరానికి రూ.250లు చొప్పున పెంచి ఐదు ఏళ్ళ కాలంలో వెయ్యి పెంచారే తప్ప వైకాపాకు ప్రేమ లేదని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి పెన్షన్ డబ్బు 13 వేల కోట్లు తమ పార్టీ కి చెందిన కాంట్రాక్టర్‌లకు పంచి పెట్టారన్నారు. సచివాలయం సిబ్బంది రాష్ట్రంలో లక్ష ఐరవై వేల మంది ఉన్నారని వారితో పెన్షన్‌లు పంపిణీ చేయించువచ్చని, కానీ పంపిణీ చేయకుండా ప్రజలను ఇబ్బంది పెడుతూ ఎన్.డి.ఎ కూటమిపై బురద చల్లేందుకు ప్రయత్నం చేస్తున్నారని జగన్ మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. ఎన్.డి.ఎ కూటమి అధికారంలోకి వచ్చిన

మిగతా 3లో

## గుడికి లేళ్ళ సీతారత్నమ్మ లక్ష రూపాయలు విరాళం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పాత బస్టాండ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా జరిగినటువంటి ఊంజల సేవ లో పాల్గొని దేవస్థానముకు లక్ష రూపాయలు చెక్కును విరాళంగా అందజేసిన లేళ్ళ సీతారత్నమ్మ కుటుంబం. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వక్కలగడ్డ తిలక్ మాట్లాడుతూ లేళ్ల సీతా రత్నమ్మ వారి కుమారుడు కృష్ణ దేవస్థానం అభివృద్ధి కొరకు లక్ష రూపాయలు విరాళం ప్రకటించడం హర్షంపదగ్గ విషయమని ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళ వారి కుటుంబ సభ్యులు ఉం టాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమాటం వెంకటేశ్వర్లు, జిడుగు సోమయ్య, గిరిధర్ పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రాం జయంతి వేడుకలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: నవ సమసమాజ నిర్మాణానికి అవిశ్రాంతంగా పోరాటం చేసిన దళిత జాతి ముద్దుబిడ్డ, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్.బాబూ జగజ్జీవన్ రావ్ జయంతి సంద ర్భంగా ఈ రోజు కొల్లూరు ఎస్సీ కాలనీలో బాబు జగ జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన కూచిపూడి మోషే, చొప్పర సత్యనారా యణ, చొప్పర సుబ్బారావు, చొప్పర చంటి, దున్న వెంక య్య, బుల్లా నవరత్నం, కార్యక్రమంలో అభిమానులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు స్వచ్ఛంద రాజీనామా



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండల పరిధిలో గల గుడి కాయలంక పంచాయతీలో 11 మంది వాలంటీర్లు శుక్రవా రం తమ విధులకు రాజీనామా చేశారు రాజీనామా పత్రా లను పంచాయతీ కార్యదర్శి అందజేశారు ఈ సందర్భం గా వాలంటీర్లు మాట్లాడుతూ స్వచ్ఛందంగా సేవ చేయా లని దృక్పథంతో గ్రామాలలో ప్రభుత్వం అందిస్తున్న సం క్షేమ పథకాలను పేదలకు చేరువ చేస్తున్న సందర్భం లో మాపై కక్ష కట్టి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు మ మ్ము లను అవమాన పరుస్తూ మాట్లాడటం ఎంతవరకు సమ ంజసం అని ఈ అవమానాల నుంచి బయటపడింది రాజీ నామా చేస్తున్నట్లు వారు తెలిపారు ఇకనుంచి జగన న్న సైనికుల పనిచేస్తామని మరోసారి జగనన్న ము ఖ్యమ ంత్రి చేసుకునేందుకు నిరంతరం శ్రమిస్తామని వారు తెలిపారు.

## నరేంద్ర వర్మ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాము

**- బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి**



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బీజేపీ ,తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని బీజేపీ నాయకులు అట్ల వెంకట కృష్ణారెడ్డి అన్నారు.బాపట్ల జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు ఆట్ల వెంకటకృష్ణా రెడ్డి శుక్రవారం బీజేపీ వేగేశన నరేంద్ర వర్మ ను కలిసి తమ మద్దతు తెల పడం తో పాటుగా కూటమి అభ్యర్థి గా వర్మ గెలుపుకు అందరితో కలిసి పనిచేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్ర మంలో రాజేష్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రామిరెడ్డి, శివకృష్ణ పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఎస్సీల సంక్షేమం, కార్మికుల అభ్యున్నతి కొరకు అహర్నిశలు కృషి చేసిన మహనీ యులు బాబూ జగ్జీవన్ రాం అని జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. బాబూ జగ్జీవన్ రాం 117వ జయంతి కార్యక్రమం ఎస్సీ సంక్షేమ సాధి కారత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్ రాం చిత్రపటానికి కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి వెలిగించి వేడు కలను ఆయన ప్రారంభించారు.సామాజిక సేవ చేస్తూనే కుల నిర్మూలన ఉద్యమాలు నడిపిన గొప్ప నాయ కులుగా బాబూ జగ్జీవన్ రాం చరిత్రలో నిలిచిపో యారని జిల్లా కలెక్టర్ తెలిపారు. 1908లో జన్మించిన ఆయన మహాత్మా గాంధీతో కలిసి క్విట్ ఇండియా



ఉద్యమంలోనూ పాల్గొనన్నారన్నారు. స్వాతంత్రం కోసం విశేషంగా కృషి చేశారని వివరిం చారు. తన జీవిత కాలం సామాజిక సేవలోనే నిలిచారన్నారు. రాజకీయ రంగంలోనూ ప్రవేశించిన ఆయన వివిధ పదవుల్లో సమర్థంగా పని చేశారన్నారు. ప్రధానంగా కుల నిర్మూలన కోసం ఉద్యమాలు నడిపారన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ప్రవేశపెట్టి శాశ్వ తంగా ఆహార సమస్యకు పరిష్కారం చూపారన్నారు. కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జె.రాజదిబోరా, సి పి ఓ శ్రీనివాసరావు, డి పి ఓ రవికుమార్, పౌరసరఫరాల సంస్థ డిఎం చంద్రశేఖర్, పి.ఆర్.ఎస్.ఈ శ్రీనివాసరావు, కలెక్టరేట్ సిబ్బంది, ఎస్సీ సంక్షేమ సాధికారత శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికి జగజ్జీవన్ రాం సేవలు చాలా గొప్పవి

రేపల్లె, మేజర్‌న్యూస్: బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట అనుసరించిన ఆదర్శాలు ఎంతో గొప్పవని రేపల్లె నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. శుక్రవారం మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలను పురస్కరిం చుకుని చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ బాబుజి చూపినసం స్కరణ,మార్గాలనూగుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.బాబుజీగా ప్రసిద్ధి చెం దిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవి తాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం అన్నారు. బాబు జగజ్జీవ న్ రామ్ 1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరం తరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధిం చారని గుర్తుచేశారు. అత్యంత గౌరవనీయమైన దళిత నా యకులలో ఒకరైన అతను 1971 భారత-పాకిస్తాన్ యు ద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో



సంస్కరణలు తెచ్చారని 1940 నుంచి 1977 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) అనుబంధ సభ్యునిగా, 1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడ బ్ల్యూసీ) ప్రతినిధిగా కూడా పనిచేశాడు. కమ్యూనికేషన్స్, రై ల్వే, రవా ణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖ ల బాధ్య తలు కూడా నిర్వహించారని తెలిపారు. ఏ శాఖలో పనిచేసిన ఆ శాఖకు వన్నెతెచ్చారని కొనియాడారు.ఈ కార్య క్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రధాన కార్యాలయంలో జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: భారత మాజీ ఉపప్రధాని డా.బాబూ జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠ లేశ్వర్. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ నేటి తరానికి బాబూ జగ్జీవన్ రాం ఆదర్శనీయుడని, అణగారిన వర్గాలు వివక్షకు గురవుతున్న తరుణంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిస్వార్థ పోరాటాలతో ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అంటరానితనం వంటి అనేక సాంఘిక దురాచారాలను రూపు మాపటంలో తన వంతు కృషి చేశారన్నారు. ఆనాటి క్విట్ ఇండియా ఉద్యమం, శాసనొల్లంఘన ఉద్యమాల లోనూ గాంధీజీ తో కలిసి అడుగులు వేశారని వివరించారు. అలాంటి గొప్ప నాయకుడు, స్వాతంత్ర సమరయోధు డుని స్మరించు కోవడం మనందరికీ గర్వకారణ మన్నా రు.ఆదర్శనీయమైన మహొన్నత వ్యక్తి నుంచి సద్గుణాలను అలవర్చుకుని సమాజం కోసం మనవంతు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, వెల్ఫేయిర్ ఆర్.ఐ డి.శ్రీని వాసరెడ్డి, అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

రేపల్లె, మేజర్‌న్యూస్: భారత రత్నఅందించవలసిన అరుదైన మహనీయులు బాబూ జగజ్జీవన్ రావ్ అని వైఎస్ఆర్ పార్టీ యువ నాయకులు మోపిదేవి రాజీవ్ అన్నారు. శుక్రవారం మాజీ ఉప ప్రధాని సీనియర్ దళిత నాయకులు బాబు జగజ్జీవన్ రావ్ జయంతిని పురస్కరించుకుని స్థానిక వైయ స్సార్ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసి అనంతరం బస్టాండ్ సెంటర్లో గల బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా రాజీవ్ మాట్లాడుతూ అత్యంత గౌరవనీయమైన దళిత నాయకు లలో ఒకరైన బాబుజీ 1971 భారత-పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచే శారన్నారని గుర్తు చేశారు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిదని, దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారని తెలిపారు.దేశంలో హరిత విప్లవం విజయ వంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషిం చారన్నారు. కేంద్ర ప్రభుత్వం సమత దివాస్ గ్రా అధికారికంగా ప్రకటించిందని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమ ంలో వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధా కృష్ణమూర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, కట్ట సుబ్బారావు, కౌన్సిలర్లు చదలవాడ



శ్రీనివాసరావు,గోరిగపూడి మాధవి ఆనంద్, అద్దేపల్లి వెం కటస్వామి,నేరేళ్ల అంజిబాబు,చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పట్టెం శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి రమా శాంత దేవి, రాష్ట్ర వన్య కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చెన్నూ లక్ష్మణరావు(ఎల్.జి) రేపల్లె మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావు లక్ష్మీ నెహ్రూ ప్రభాకర్, వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయ కులు బోరు మాదిగ పల్లి సర్పంచ్ చందోలు దేవదాసు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమాట బాలాజీ, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు చిత్రాల ఒబేద్, బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దేవి ప్రసాద్ రేపల్లె పట్టణ మండల యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల రాజ్ పాల్, యాంద్రపాటి సుధీర్, వైయస్సార్ పార్టీ నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వమే భారతీయ తత్వం అని చాటిన బాబూ జగ్జీవన్ రాం : డా.వి.శ్రీనివాసరావు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:వెనుకబడిన వర్గాల నుంచి వచ్చినప్పటికీ విద్యలో నూ, ఉన్నత విలువల సాధనలోను అకుంఠిత దీక్షతో పోరాడి సమానత్వ భావన కోసం విశేషంగా కృషి చేసిన మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం విద్యార్థి లోకానికి ఆదర్శనీయుడని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియే ట్ డీన్ డా.వి.శ్రీనివాస రావు అన్నారు. కళాశాలలో జరిగిన జగ్జీవన్ రాం117 వ జయంతి సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మహా త్మా గాంధీ ప్రారంభించిన అంట రాని తనం వ్యతిరేక ఉద్యమంలోను, సత్యా గ్రహం,క్విట్ ఇండియా ఉద్యమా లలో ను చురుకుగా పాల్గొన్నందుకు రెండు సార్లు జైలు శిక్ష అనుభవించిన జగ్జీవన్ రాం స్వాతంత్ర్యం వచ్చిన తరు వాత



భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రిగా బాధ్యతలు నిర్వహిం చి ఆ పదవికే వన్నె తెచ్చార న్నారు.కేంద్ర వ్యవసాయ మంత్రిగా వ్యవసాయాన్ని ఆధునీకరి ంచడంలో ఆయన నిర్వహించిన పాత్ర గణనీ యమైనదని, భారత దేశంలో హరిత విప్లవ సాధనలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైన దన్నారు.1974 లో కరువు సంభవించి నప్పుడు ఆహార ధాన్యాల కొరతను నివారించడంకోసం ఆయన అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించి రైతా ంగం మన్ననలు పొందారన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభు త్వంలో అతి పిన్న వయసులోనే మంత్రి గా బాధ్యతలు చేపట్టి నాటి యువతకు ప్రతినిధిగా నిల బడడమేకాక భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా రాజ్యా ంగ నిర్మాణం లో భాగస్వాము లయ్యా రన్నారు. అంతేకాకు ండా భారత రాజ్యా ంగ పరిషత్ నందు దళితుల హక్కుల కోసం వాదించి సమానత్వం కోసం అవిశ్రాంత పోరాటం చేశాడన్నారు.1936 నుండి 1986 వరకు భారత పార్లమెం టులో నలభై ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించిన అరుదైన రికార్డు ద్వారా ప్రపంచ రికార్డు సృష్టించా రన్నా రు. ఆయన జయంతిని భారతదే శంలో సమానత్వ దినోత్సవంగా జరుపు కోవడం ముదావ హమన్నారు. జగ్జీవన్ రాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. జాతీ య సేవ పథకం నిర్వ హించిన ఈ కార్యక్రమ ంలో ఎన్.ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డా.సి. సంధ్య రాణి,డా.ఎం. లత, డా.బి. అపర్ణ, డా.డి. వి.సాయిరాం కుమార్, డా. ఏ.గో పాల్, డా.టి.మ ధుమతి, డా.కే.సు శీల, డా. ఎస్. ప్రతిభశ్రీ, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి పెద్దపీట : ఎంపీ మాగుంట





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులు కోసం ఏర్పాటు చేసే విందు ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సాధిఖానా వద్ద ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిధి గా విచేశారు. ఈ సందర్బంగా ఎంపీ మాట్లాడుతు మా గుంట కుటుంబానికి సింగరాయకొండ మండలంతో ప్రత్యేక అను బంధం కలిగి ఉన్నదని గుర్తు చేశారు. గతంలో షాదిఖానా నిర్మాణం కోసం ఎంపీ నిధులను కేటా యించి అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు. మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గస్తులు మాగుంట సుబ్బరామిరెడ్డి జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మండలంలో తాగు నీరు సమస్య తీర్చి, ఎంతో మంది కి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో స్థానికంగా ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. మాగుంట, దామచర్ల కుటుంబం ఎప్పుడు ప్రజాసేవకే అంకితంగా పనిచేస్తుందన్నారు. రంజాన్ సందర్భంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎలక్షన్‌లో ఎంపీ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముస్లిం సోదరులును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో సాధికార నిర్మాణం కోసం 30 లక్షల రూపాయల ను కేటాయిస్తే ఈ వైసీపీ ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసిందని గుర్తు చేశారు. ముస్లింల సంక్షేమం అభివృద్ధి గత తెలుగుదేశం ప్రభుత్వం లోనే సాధ్యమైనదని, మళ్లీ 2024ఎలక్షన్లో ముస్లిం సోదరులు ఆదరిస్తే వారి సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లా డుతూ ముస్లింల అభివృద్ధి కోసం గత తెలుగు దేశం మాజీ ఎమ్మెల్యే దామచర్ల ఆంజనేయులు ఎంతో అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. మాగుంట దామచర్ల కుటుంబం ఎప్పుడు సేవా కార్యక్రమాలకు ముందంజలో ఉంటుందని ఎల్లప్పుడూ ప్రజాసేవకే అంకితంగా నిలుస్తుందన్నారు. ముస్లిం సోదరులు సుఖసంతోషాలతో ఆనందంగా రంజాన్ పండగను జరుపుకోవాలని అన్నారు. రానున్న ఎన్నికలలో తెదేపా ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి కొండేపి నియోజక వర్గం ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముస్లిం సోదరులను కోరారు. అనంతరం ముస్లిం సోదరులు ఎమ్మెల్యే స్వామిని, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో పాల్గొని వడ్డించారు. జనసేన జిల్లా అధ్యక్షులు రియాజ్,మండల అధ్యక్షులు ఎల్పూల సింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, టౌన్ అధ్యక్షులు కూనపురెడ్డి సుబ్బారావు, న్యాయ విభాగం అధ్యక్షులు సన్నీ బోయిన శ్రీనివాసులు నాయుడు, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అజీమ్, జనసేన నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు మండల పరిధిలోని ఉలిచి మాదిగ పల్లె తుఫాన్ సెంటర్ ఆవరణంలో జరిగిన బాబు జగజీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని సభా కార్యక్రమానికి ముందుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి కూడా పూలమాలతో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు మాట్లాడారు.వక్తలు కొమ్ము శ్యాం కుమార్, ఒంగోలు మండల డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము శ్రీరాములు మాజీఎంపీటీసీ జగ్జీవన్‌రామ్ యువజన సంఘమ్ సభ్యులు సుధాకర్ రావు కోటేశ్వరరావు, నాని నాగేశ్వరరావు, గ్రామ వైస్. ప్రెసిడెంట్ కొమ్ము శేషగిరి. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్‌కట్ చేసి సంబ రాలు జరుపుకున్నారు. తదుపరి మాదిగ పల్లెకు చెందిన కావూరి విజయ చంద్ర పిహెచ్‌డి సాధించిన సందర్బంగా ఆయనను దుస్సాలువతో సత్కరించారు.

## ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఘన నివాళి



స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, రాజకీయ వేత్త డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బాబు జగజ్జీవన్ రాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శుక్రవారం నాడు ఒంగోలు నగరంలోని కోలాస్ హెూటల్ వద్ద గల బాబు జగజ్జీవన్ రాం విగ్రహానికి ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పూలమా లలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గేరా అజయ్ బాబు, అంగలకుర్తి ప్రసాద్, నంబూరి సురేష్, వేసుపోగు కోటయ్య, ఒంగోలు వసంత్ కుమార్, కావూరి ఇమ్మానుయేలు (వెస్ప),మక్కెన రత్నం(బుజ్జి) పాల్గొన్నారు.



అలాగే డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా ఛైర్మన్, మేడ్ జిల్లా అధ్యక్షులు ఎండ్లూరి చిట్టిబాబు అన్నారు. జయంతి సందర్భంగా స్థానిక కోలాస్ వద్ద ఉన్న జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు పాల్గొన్నారు.

## నా బలం, బలగం టిడిపి కార్యకర్తలే

### టిడిపిలో చేరిన 15 వైకాపా కుటుంబాలు

### కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటా: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి,మేజర్‌న్యూస్: నాయుడుపాలెం పంచాయతీ పరిధిలోని పెద్దరావిపాడు ఎస్.సి కాలనీకి చెందిన 15 కుటుంబాలు వై.సి.పిని వీడి దర్శి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ టిడిపి, జనసేన, బి.జె.పి కార్యకర్తలే తనకు బలం, బలగం అని అన్నారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని చెప్పారు. వైకాపా అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి, భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్. మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు సోదరులు గొట్టిపాటి రాంబాబు, మాజీ ఎమెల్యే గొట్టిపాటి నరసయ్య సతీమణి పద్మ, లాయర్ వీరపనేని రంగ, మాజీ యంపిపి మందలపు వెంకటరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, శంకరాపురం సర్పంచ్ కూరపాటి నారాయణ స్వామి, నాయుడు పాలెం మాజీ సర్పంచ్ బద్రి గోపాల్ రెడ్డి, పసుపుగల్లు మాజీ సర్పంచ్ ఇందూరి పిచ్చి రెడ్డి, ఊళ్ళగల్లు, కెల్లంపల్లి మాజీ సర్పంచ్ లు చౌదరి, నిడమానూరి శ్రీను, చుంచు నారాయణ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా

**మొదటి పేజీ తరువాయి** చేయకుండా మాట తప్పి మడమ తిప్పారన్నారు. ఆయన కోసం కష్టపడి పనిచేసిన నాయకులకు సైతం విలువ లేకుండా ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారన్నారు. అందుకే అనేకమంది నాయకులు ప్రజల కోసం పనిచేసే జగన్మోహన్‌రెడ్డి తీరుతో విసిగి వేసారి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఒక మంచి ఆశయంతో పుట్టిన పార్టీ అన్నారు. ప్రతి నాయకునికి మంచి గౌరవం ఇస్తూ విలువనిస్తూ నాయకులుగా తయారు చేయడం తెలుగుదేశం పార్టీలోనే సాధ్యమన్నారు. సమన్వయంతో పనిచేసే సమర్థ నాయకత్వానికి ప్రతీక తెలుగుదేశం అన్నారు.రాష్ట్రానికి విజన్ సమర్ధత అనుభవం కలిగిన చంద్రబాబు నాయకత్వం అవసరమన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి మళ్లీ గాడిలో పడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీలో నాయకులకు ఎక్కడా గౌరవం తగ్గకుండా వారి ఆత్మ గౌరవాన్ని పెంచేలా పనిచేస్తాన న్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. సమన్వయంతో ఒక అద్భుత మెజారిటీతో విజయం సాధించేందుకు కలిసికట్టుగా పనిచేద్దామన్నారు.



**చేరికలే.. చేరికలు**

తెలుగుదేశంపార్టీలో చేరికల జోరు హెూరెత్తుతోంది. వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో వైసీపీని వీడి నాయకులు కార్య కర్తలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. మార్టూరు కు చెందిన సీనియర్ నాయకులు తగేడ్ల ఆంజనేయులు తోపాటు పొనపల్లి శ్రీనివాస్, పసుమర్తి శ్యాంకుమార్, గోపనబోయిన చిన్న వెంకటేశ్వర్లు, అట్లూరి రత్నం, నువ్వుల శ్రీనివాసరావు, నువ్వుల నాగేశ్వరరావు, పచ్చవ శ్యామ్, తన్నీరు శ్రీనివాసరావు, సయ్యద్ బాజీ సుభాని, పాల్ 30 కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరిసమక్షంలో తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## మా గెలుపు.. మీ చేతుల్లోనే...

**మొదటి పేజీ తరువాయి** అభివృద్ధి చెందుతుందన్నారు. మాగుంట కుటుంబాన్ని జిల్లా ప్రజలు ఆశీర్వదించాలన్నారు. మళ్లీ మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపునకు జనసేన కృషి చేస్తుందన్నారు. బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ రాబోవు సాధారణ ఎన్నికలలో బిజెపి దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఎన్డీయే కూటమిలో చేర్చు కోవటానికి టీడీపీ పార్టీకి బిజెపి అధిష్ఠానం ఆమోదం తెలిపిందన్నారు. అధిష్టానం ఆదేశాలతో ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపుకు కష్టపడి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మంత్రి శ్రీను, తాతా ప్రసాద్, బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి బొద్దు లూరి ఆంజనేయులు, సీతారామయ్య, రాయపాటి అజయ్, అమర సింహం, జనరల్ సెక్రటరీ శివాజీ, జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రానికి పూర్వ వైభవం

**మొదటి పేజీ తరువాయి**

జరిగిందని తెలియజేశారు.

**మహిళా సంక్షేమానికి చేసింది శూన్యం**

మహిళల ఆర్థిక స్వావలంబనకు చంద్రబాబు అమలు చేసిన అనేక పథకాలను రద్దు చేసి తాను మహిళా ఉద్ధారకుడిగా మాట్లాడటం దుర్మార్గం.పిన్నమ్మ తాళి తెంచిన నరహంతకుల్ని రక్షిస్తున్న జగన్ రెడ్డి మహిళా ద్రోహి కాదా?చెల్లికి ఆస్తిలో భాగం ఇవ్వని జగన్ రెడ్డి మోసగాడు కాదా?సొంత చెల్లిళ్లకే న్యాయం చేయలేని జగన్ రెడ్డి రాష్ట్రంలోని ఆడబిడ్డలను ఉద్ధరిస్తాడా? జీతాలు పెంచమని వేడుకున్న అంగన్వాడీ,ఆశా వర్కర్లను పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం, ఏపీని అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్‌గా



మార్చడం మహిళల పట్ల జగన్ రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనం. జగన్ రెడ్డి చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని. రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని మహిళలే గద్దె దించుతారన్నారు.వైసీపీ విధ్వంసం పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసమే ఉమ్మడి కూటమి.జగన్ రాష్ట్రాన్ని పూర్తిగా విధ్వంసం చేశాడు. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేశాడు,రివర్స్ పాలనలో నష్టపోయిన రాష్ట్రంపై బాధ్యతతో... దుష్ట పాలనను అంతం చేయడానికి బీజేపీ, టీడీపీ,జనసేన కలిసి పోటీ చేస్తున్నాయి. మళ్లీ రాష్ట్రాన్ని గాడిన పెట్టాలి అంటే కేంద్ర సహకారం అవసరం. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో గతంలో భాగస్వామిగా ఉంది.2 5 ఏళ్ల క్రితమే ఎన్డీఏలో కీలక భాగస్వామిగా తెలుగుదేశం పని చేసిందని అన్నారు. పోలవరం పూర్తికి, రాజధాని నిర్మాణానికి,పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌళిక సదుపాయాల కల్పనకు కేంద్రసాయం ఎంతో అవసరమని తెలిపారు.తెదేపా ప్రభుత్వ హయాంలో కేంద్ర నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మానవహక్కుల సంఘం ఉపాధ్యక్షులు అర్వపల్లి ఆంజనేయులు, గ్రామ మాజీ సర్పంచ్ చెరుకూరి ఆంజనేయులు, అడుసుమల్లి శ్రీహర్ష స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్‌డిఏ కూటమి వాలంటీర్లకు వ్యతిరేకం కాదు

**మొదటి పేజీ తరువాయి** వెంటనే 4 వేలు పెన్షన్ ఇంటి వద్దనే అందచేయటం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నారాపుశెట్టి పాపారావు, జనసేన ఇంచార్జి బొటుకు రమేష్, బీజేపీ ఇంచార్జి మాడపాకుల శ్రీను, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రాం జయంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: భారత దేశ తొలి మాజీ ఉప ప్రధాని దళిత నేత, బడుగు బలహీన వర్గాల అభ్యున తికి పాటుపడిన మహనీయులు బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కర్లపాలెం ఐలాండ్ సెంటర్లలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కర్లపాలెం మండల అంబేద్కర్ సేవాసమాఖ్య గౌరవఅధ్యక్షులు ఎం. పరమానందకుమార్ ఆధ్వర్యంలో బాబూ జగజ్జివన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కాగిత సుబాష్ చంద్రబోస్, పేర్లి రాజేష్, కూచిపూడి శామ్యూల్ జాన్ (ఆమోస్ ), యిర్మీయా, సాంబయ్య, కాగిత దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్



పామూరు, మేజర్‌న్యూస్: జనం కోసం జీవితాన్ని అం కితం చేసిన తొలి దళిత ఒక ప్రధాని పేద వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశా రని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శు క్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాం తం వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటు పల్లి శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్. గౌస్ బాషా, మన్నం రమణయ్య, పందిటి హరీష్, యారవ ప్రసాద్ రెడ్డి, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, పిష్ రంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

### బాబు జగ్జీవన్ రామ్‌కు దారపనేని ఘన నివాళి



స్వాతంత్ర్య సమరయోధులు తొలి ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని దారపనేని క్యాంపు కార్యాలయంలో శు క్రవారం బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ బాబూజీగా ప్రసిద్ధి చెందారని, భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కా కుండా ఉప ప్రధానిగా వ్యవహరించారన్నారు.

## ఉచితంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా



పొదిలి, మేజర్‌న్యూస్ : మండలంలోని కుంచేపల్లె గ్రామ పంచాయితీలో పండు స్నేహ చికెన్ సెంటర్ల అధినేత వరి కుంట్ల అనిల్ ఆధ్వర్యంలో తన సొంత నిధులతో ఉచి తంగా ట్యాంకర్ ద్వారా చేనీటి సరఫరాను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరికుంట్ల డేవిడ్, వరికుంట్ల ఏసు మేస్త్రి, తాళ్లూరి ఇస్రాయిల్, వరి కుంట్ల కోటయ్య, తాళ్లూరి మత్తయ్య, వరికుంట్ల ఎర్ర య్య, పవన్ , బుల్లోడు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఆ గ్రామ ప్రజలు అనీల్ ను అభినందించారు.

# ఎన్నికల యుద్ధానికి చైతన్య రథం సిద్ధం

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు ఎన్నికల ప్రచార రథాన్ని ఆ పార్టీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎరిక్షన్ బాబు డాక్టర్ మన్నే రవీంద్ర ప్రారంభించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో సర్వమత ప్రార్ధనలు నిర్వహించి చైతన్య రథాన్ని ప్రారంభించారు. తదనంతరం యర్రగొండపాలెం పట్టణంలో ప్రచారం నిర్వహించి రాష్ట్రంలో సైకో పాలన పోవాలని చంద్రన్న పాలన రావాలని కార్యకర్తలు, నాయకులు నినాదాలు చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోను 'భవిష్యత్తుకు గ్యారెంటీ' ఈ ప్రచార చైతన్య రథయాత్ర ద్వారా ప్రజల్లోకి పూర్తిస్థాయిలో తీసుకెళ్లేందుకు యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సిద్ధమయ్యారు.

**బాబు జగ్జీవన్ రామ్‌కి ఘన నివాళి**

సామాజిక సంక్షేమ నేత బడు బలహీన వర్గాల వారి ఆశ జ్యోతి స్వతంత్ర సమరయోధులు దళిత జాతి ముద్దుబిడ్డ భారతదేశ మొట్ట మొదటి ఉప ప్రధాని వెనుకబడిన వారి ఆశయాలకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ యర్రగొండపాలెం పట్టణంలోని ఆయన విగ్రహానికి యర్రగొండపాలెం టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు పశ్చిమ ప్రాంత వైద్య ప్రదాత యర్రగొండపాలెం తెలుగుదేశం సీనియర్ నాయకుడు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర పూలమాలలు వేసి ఘనంగా నివళులర్పించారు. అనంతరం యర్రగొండపాలెం పట్టణంలో ప్రచారం ప్రారంభించారు. ప్రతి వ్యాపారస్తుల వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశ



పెట్టే సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులు గురించి చంద్రబాబు నాయుడు మ్యానిఫెస్టో గురించి వివరించి చెప్పారు.అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన అవినీతి అక్రమాలు గురించి వారి వైఫల్యాల గురించి కూడా విసృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం టీడీపీ అధ్యక్షులు కార్యదర్శులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

రేపల్లె, మేజర్‌న్యూస్: బాబుజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం స్థానిక శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ అన్నారు. బాబు జగజ్జీవన్ రావ్ 116 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బస్టాండ్ దగ్గర ఉన్న బాబూ జగజ్జీవన్ రావ్ విగ్రహాన్ని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అనగాని మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ 1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారని గుర్తుచేశారు.. అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన అతను 1971 భారత-పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారన్నారని తెలిపారు.రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిదని, దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారని తెలిపారు. 1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తెచ్చారని 1940



నుంచి 1977 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) అనుబంధ సభ్యునిగా, 1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ప్రతినిధిగా కూడా పనిచేశాడు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారని తెలిపారు. ఏ శాఖలో పనిచేసిన ఆ శాఖకు వన్నెతెచ్చారని కొనియాడారు.దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారన్నారని తెలిపారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పంతాని మురళీధరరావు, తాత ఏడుకొండలు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీయన్‌కి ఎమ్మార్పీయస్ నేతలు మద్దతు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: టిడి పి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బి య న్ విజయకుమార్ కార్యాలయం లో సం తనూతలపాడు నియోజకవర్గ ఎమ్మా ర్పీఎ స్ నాయకులు తొరటి ఆనం ద్ మాదిగ ఆధ్వర్యంలో సుమారు 200 మం దితో ప్రత్యక్షంగా మద్దతు తెలిపారు. మే 13న జరగనున్న ఎన్నికలలో బియన్ విజ య్ కుమార్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తా మని హామీ ఇచ్చారు. నియోజ కవర్గ ప్రజ లందరికి సంక్షేమం, అభివృద్ధి కార్యక్ర మాలు చేపడతానని భరోసా కల్పి ంచిన బిఎన్ విజయ్ కుమార్‌కి ఎమ్మా ర్పీఎస్ నా యకులు ధన్యవాదాలు తెలి యజేశారు.

# పేదలకు రంజాన్ కిట్లు పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణానికి చెందిన మాస్టర్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. శుక్రవారం నాడు పట్టణంలోని దాదాపు రెండు వందల కుటుంబాలకు మాస్టర్ సోషల్ సర్వీస్ సమస్త తరుపున సయ్యద్ గౌస్ మొహిద్దీన్ ఈ రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. బియ్యం, పప్పు, వంటనూనేతోపాటు పండుగను ఆనందంగా చేసుకొనేందుకు వాడే అన్ని రకాల వస్తువులతో కూడిన రంజాన్ కిట్లను ఆయన అందజేశారు. రంజాన్ ఉపవాసం పరమార్థం పేదల ఆకలిని తెలుసుకోవడం, ఉన్నవారు తమ వద్దనున్న కొంత మొత్తాన్ని పేదలకు పంచడం అని ఆయన పేర్కొన్నారు. పేదల ఆకలిదప్పులను ఉపవాసం ఉండి తెలుసుకోవడమే పవిత్ర రంజాన్ మాస ఉపవాసాల అసలు ఉద్దేశమన్నారు. పేదల హక్కులను కూడా నెరవేర్చే బాధ్యత



ప్రతి ముస్లింపై ఉందన్నారు. ఆ హక్కులను నెరవేర్చే క్రమంలో తమ మాస్టర్ సోషల్ సర్వీసెస్ తరుపున గత ఏడుళ్లుగా ఈ రంజాన్ కిట్ల పంపిణీ చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఇలా పంపిణీ చేయడంతో రంజాన్ మాసం అసలు ఉద్దేశాన్ని నెరవేర్చినట్లుగా తాను సంతోషంగా ఏడాది మొత్తం గడుపుతానని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలను రానున్న రోజుల్లో మరింత విస్తృతం చేస్తామన్నారు.

## పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు



కొండేపి, మేజర్‌న్యూస్: రానున్న సార్వ త్రి క ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని పివో, ఎ.పి.వోలకు పోలింగ్ నిర్వహణపై శు క్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠ శాల నందు వెలుగొండ ప్రాజెక్ట్ ప్రత్యేక కలెక్టర్ కె.ఝాన్సీలక్ష్మి పర్యవేక్షణలో ఆర్‌వో అరవకుమార్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతు లు నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో పోలింగ్ బూత్‌లో ఓటు ఎలా వేయా లి, బ్యాలెట్ ఓటు ఎలా వే యాలి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈవిఎంల నిర్వహణ, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. 308 మంది సిబ్బంది, ఫ్లయి ంగ్ స్క్వాడ్, పిఓలు ఏపీవోలు, వీ ఆర్వో లకు శిక్షణ తరగతులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈవో అనిత రోజా రాణి, జిల్లా శిక్షణ నోడల్ అధి కారి ఎస్.సుబ్బారావు, ఎమ్మార్వో బి.కి రణ్ కు మార్, ఎంఈవో పి.రామా రావు, ఆరు మం డలాల ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల ఏకైక నాయకులు చంద్రబాబు నాయుడు

రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి విజన్ కలిగిన ఏకైక నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రేపల్లె మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వడ్డీ వారి పాలెం, బొందలగరువు పంచాయితీ లో సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి మేనిఫెస్టోను ప్రతి గృహానికి అందించి చేకూరే లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా రామాంజనే యులు మాట్లాడుతూ జగన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని దానికి నిదర్శనం మన రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ కనపడటం లేదన్నారు. నిరంతరం మోసాలతో ప్రజలలో తిరుగుతూ మరోసారి రాష్ట్ర ప్రజలను



మోసం చేసేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. జగన్ కు ఓటు వేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టవద్దు అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డీ వారి పాలెం సర్పంచ్ వడ్డీ లక్ష్మాజీ, వర్రే వరుణ్ కుమార్, వరప్రసాద్, బావిరెడ్డి వెంకయ్య,అరవింద్, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం

కొల్లూరు,మేజర్‌న్యూస్ కొల్లూరు విద్యుత్ సబ్ స్టేషన్ నందు న్యూ ట్రాన్ఫార్మరం ఏర్పాటు చేయునందున కొ ల్లూరు సబ్టేషన్ పరిధిలోని కొల్లూరు, రావికంపాడు, క్రాప, బొద్దులూరిపాడు, కోటిపల్లి, దోనేపూడి, ఆవుల వారి పాలెం, గాజులంక, పెసర్లంక, చినపులివర్రు గ్రామాల్లో శనివారం ఉదయం 8 గంటల నుండి సా యంత్రం ఐదు గంటల వరకు ఆయా గ్రామాల్లో విద్యుత్ అంతరాయము ఉంటుందని వినియోగదారు లు సహకరించవలసిందిగా కొల్లూరు మండల విద్యుత్ శాఖ అధికారి సుధాకర్ బాబు శు క్రవారం తెలియజేశారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను వైకాపా, టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ ట్రంకు రోడ్డులోని బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే పార్టీ కార్యాలయం వద్ద బాబు జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలవేసి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు కామ ని విజయ్ కుమార్ ట్రంకు రోడ్, అరుంధతి నగర్‌లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ...



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత ఉప ప్రధాని బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్ జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ డాక్టర్ ఎం.మస్తానయ్య బాబూ జగ్ జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ తమ సందేశములో అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరుగని కృషి సల్పిన సంఘ సంస్కర్త బాబూ జగ్ జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ పిఎస్ఎస్ నాయక్, వై.వి.ఆది సత్యనారాయణ, ఎం.వేంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ పిఓ సురేష్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నవ సమాజ నిర్మాణానికి కృషి చేసింది జగ్జవన్ రాం: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: నవ సమాజ నిర్మాణానికి అవిశ్రాంతంగా పోరాటం చేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అని దర్శి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి టిడిపి కార్యాలయంలో గొట్టిపాటి లక్ష్మి జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ను నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ దళిత జాతి ముద్దు బిడ్డ, ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు జగజీవన్ రామ్ అని అన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన దివ్య స్మృతికి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ యంపిపి మందలపు వెంకట రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ సర్పంచ్‌లు బద్రి గోపాల్ రెడ్డి, ఇందూరి పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడండి: నక్కా



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రామరాజ్య పాలనతో కూడిన ప్రజాస్వామ్య పాలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వేమూరు అసెంబ్లీ బిజెపి,జనసేన, తెలుగుదేశం కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు కోరారు.శుక్రవారం సాయంత్రం మండలంలోని చింత మోటు,పెదలంక,పెసర్లంక గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ముందుగా చింతమోటు కాలనీ వద్ద భారీగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆనంద బాబును గజమాలతో సత్కరించి,మేళ తాళాలతో గ్రామంలోనికి ఊరేగింపుగా తీసుకువెళ్లారు.గ్రామ కూడళ్ళలో ఎదురుచూస్తున్న మహిళలతో ఆనందబాబు ముచ్చటించారు.తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు.అనంతరం ప్రచార రథం పై మాజీ ఎమ్మెల్యే మమ్మనేని వెంకటసుబ్బయ్య,జనసేన వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్ లతో కలసి మూడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.పెదలంక సెంటర్లో ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీకి ఓటు వేయవద్దని జగన్ సొంత చెల్లెల్లే చెబుతున్నారన్నారు. నాలుగు సంవత్సరాల ప్రభుత్వ కాలంలో 158 మంది దళితులను పొట్టన పెట్టారన్నారు.నా ఎస్సీలు అంటూ వారి గొంతు నే కోస్తున్నారన్నారు.అభం శుభం ఎరుగని వృద్ధులను పింఛన్ నెపంతో 32 మందిని జగన్ చంపేశారన్నారు.అటువంటి వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతోనే వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తూ, పింఛన్ను రూ 4వేలు చేస్తారన్నారు.వాలంటీర్లను రాజీనామా చేయమని వైసిపి నాయకులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. వాలంటీర్ల పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులకు వివక్షత లేదన్నారు.ప్రతిచోట ఆనందబాబుకు మహిళలు హారతులు ఇచ్చి, రోడ్ల వెంట పూల వర్షం కురిపించారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు వాకా ఆనంద శేషు బాబు,రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా,బట్టు మల్లికార్జునరావు,మోటూరు పుణ్య శ్రీనివాసరావు,యడ్ల జయసీలరావు,కనపర్తి సుంద ్రరావు,విశంకర్రావు,వేములపల్లి జగన్నాథరావు,డొక్కు శ్రీనివాసరావులు,శంషుద్దీన్,వాకా వెంకటనారాయణ, రాజేష్, మండల పరిధిలోని,మూడు గ్రామాలకు సంబ ంధించిన తెలుగుదేశం పార్టీ,జన బిజెపి,జనసేన నాయకులు,కార్యక ర్తలు,అభిమానులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆనంద్ బాబు కోసం ప్రచారం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పరిధిలోని దోనేపూడి గ్రామంలో శుక్రవారం సాయంత్రం టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి పోలేట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి నక్క ఆనంద్ బాబు గెలుపు కోసం ఇంటింటా తిరిగి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ముద్రించి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఆనంద్ బాబుని గెలిపించాలంటూప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ , రాష్ట్ర తెలుగు యువత అధికారి ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, సుంకర రామ్మోహన్ బాబు,ఎలవర్తి కోటేశ్వరరావు ,సంగం డైరీ డైరెక్టర్ గుత్తికొండ జ్ఞానానంద భగవాన్, మహేష్ , నిమ్మగడ్డ అనిల్ ,ధూళిపూడి కృష్ణ, మున్నంగి విజయ్, ఎడ్ల శ్రీను జి.ప్రసాద్ సిగిరి శెట్టిరాఘవరావు, కుటుంబరావు, సొంటి సత్యనారాయణ, ధోనిపూడి గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి



కర్లపాలెం, మేజర్ న్యూస్.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. కర్లపాలెం పంచాయతీ రాజీవ్ నగర్ కాలనిలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడు కలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రవ టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కుమ్మరికుంట దాస్ ,నక్కల వెంకట స్వామి, పిట్ల వసంతరెడ్డి,చిన్న ,గోన పౌల్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: బాబుజీగా ప్రసిద్ధి చెందిన బాబు జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం, అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారతదేశ మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్. యర్రగొండపాలెం కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జెడ్పీటీసీ చేదూరి విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో అలాగే పుల్లలచెరువు మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కం దుల వెంకటయ్య, మల్లపాలెం ఎంపీటీసీ రాములు ఆధ్వర్య ంలో పూలమాల వేసి ఆయన 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతరం దళిత నాయకులు మా ట్లాడుతూ బడుగుల ఆశాజీవి జగ్జీవన్ రామ్ అన్నారు. దళి తుల అభ్యున్నతికి జీవితాంతం విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ పాలెం వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగజ్జీవన్ రామ్ జయంతి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలాలి ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి ఘనంగా జరిగింది. స్వాతంత్ర సమర యోధుడు, సంఘసంస్కర్త, నలభై ఏళ్లపాటు పార్లమెంటులో వివిధ రకాల మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. భారత రాజ్యాంగంలో సామాజిక న్యాయసూత్రాల ప్రాముఖ్యతకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన వారిలో బాబు జగజ్జీవన్ రామ్ ఒకరు అని వారి సామాజిక సమానత్వం కోసం ఆయన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని,ఘనంగా నివాళులు అర్పి ంచారు. బాబుజగజ్జీవన్ రామ్ చిత్ర పఠాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్రను అఖండ మెజార్టీతో గెలిపించాలి: సానికొమ్ము తిరుపతి రెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసరిపల్లి గ్రామ పంచాయతీలోని గముల్ల పాలెంలో మన ఊరు మన ఉగ్ర శంఖారావం - సూపర్ సిక్స్ పథకాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, ఒంగోలు పార్లమెంట్ ఎన్డీఏ కూటమి, తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేయమని చెప్పు కుంటూ ప్రచారం నిర్వహించబ డుచున్నది. పేద ప్రజల ఆకలిని తీర్చి వేల మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించి పేదవారి బతుకులు వెలుగును నింపిన ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాబోయే రోజుల్లో కనిగిరిని విజయ పథంలో నడపాలంటే ఒకే ఒక్క నాయ కుడు మన ఉగ్ర నరసింహారెడ్డిని విజన్ ఉన్న నాయకుడు మన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కస్టర్డ్ ఇన్చార్జి గాయం తిరుపతి రెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, దేవి రెడ్డి రాజా రామి రెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, బలసాని కోటయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, కూడలి దశరథ, కూరాకు బాల నారాయణ, తాతపూడి బుజ్జి, మాసిపోగు ఎర్రయ్య, కత్తి కిషోర్, పగడాల శ్రీరాములురెడ్డి, పోతురాజు వీరబ్రహ్మం, సుమిత్ర తిరుపతిరెడ్డి, నాలి గంగాధర్, దాసరిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కాటేపల్లి చిన్న ఆవులయ్య, అంబటి అనిల్, దోసపాటి వెంకట నరసయ్య, దోసపాటి రమణ, సుంకి శాలరీగన్, కృపయ్య, రామయ్య, ఓబులేష్, చిన్న శేఖర్, చిన్న, రోశయ్య, నరేంద్ర గౌడ్, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: కొరిసపాడు మండలంలో శుక్రవారం జరిగిన పలు కార్యక్రమాలలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. మండలంలోని కొరిసపాడు గ్రామానికి చెందిన మండవ కిషోర్ శశి





దంపతుల కుమారుడు పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని హాజరై ఇద్వత్ కార్తికేయకు ఆశీస్సులు తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గోలి వెంకటేశ్వర్లు లక్ష్మీ ప్రసన్న దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హాజరై వధువు వెంకట భార్గవి ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఒంగోలులోని శ్రీరామ్ మూర్తి నూతన గృహప్రవేశం వేడుకలకు, పట్టణంలోని నాలుగవ డివిజన్ ఇస్లాంపేట మక్కా మసీదు నందు ముస్లిం సోదరుల ఆత్మీయ సమావేశానికి ఒంగోలు పార్లమెంట్ మరియు శాసనసభ అభ్యర్థులు మాగుంట శ్రీనివాసరెడ్డి, దామచర్ల జనార్ధన్ రావులతో కలిసి పాల్గొన్నారు.

## టీడీపీ శంఖారామంలో కందుల రోహిత్

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో నాయుడుపల్లి కాలనీలో నిర్వహించిన శంఖారామంలో కందుల రోహిత్ రెడ్డి, రావి కపిల్ రెడ్డి పాల్గొని టీడీపీ పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి తిరిగి వివరించారు టీడీపీ పార్టీకి ఓటు వేసి కందుల నారాయణ రెడ్డి గెలుపుకు సహకరించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని టీడీపీ నాయకులు తెలిపారు. ప్రతి ఇంటికి యేడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళకు నెలకు రూ.1500 నగదు ఇస్తారన్నారు. రైతుకు రూ.20వేలు పెట్టుబడి నిధి, తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి రూ.15 వేలు నగదు తదితర పథకాలను అమలు చేస్తుందన్నారు. రెండు నెలల్లో టీడీపీ ప్రభుత్వం వస్తుందని ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని



కోరారు. వైసీపీ ప్రభుత్వ ఆగడాలను ప్రజలకు వివరిస్తూ టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమం లోమండల తెలుగు యువత అధ్యక్షులు మేకల వెంకట యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, టిడిపి మండల నాయకులు ఈర్ల వెంకటయ్య, కాలంగి పెద్ద శ్రీనివాసులు, తర్లుపాడు మండలయూత్ ఉపాధ్యక్షులు షేక్ ఖైరు, బొంబాయి నమ్ముల లక్ష్మయ్య, వలి, తర్లుపాడు గ్రామ కమిటీ సభ్యులు ఈర్ల పెద్ద కాశయ్య, మాజీ మండల



అధ్యక్షులు అంగిరేకుల బాలకోటయ్య, సీనియర్ నాయకులు కుందురు చిన్న కాసిరెడ్డి, కొలగట్ల గంగాధర్ రెడ్డి, ఈర్ల శ్రీనివాసులు, గోసు వెంకటేశ్వర్లు, ఐటీడీపీ గ్రామ అధ్యక్షులు శ్యామ్, బన్నీ, బెనర్జీ, గణేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి ... అభివృద్ధి చేసి చూపిస్తా





- సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- ఐదు అంశాలు అమలు చేయకపోతే భవిష్యత్తులో ఎమ్మెల్యేగా పోటీ చేయను
- పామూరులో వైసీపీకి ఎదురు దెబ్బ
- వైసీపీ నుంచి టిడిపిలోకి 72 కుటుంబాలు చేరిక
- జీప్ సెంటర్‌కు చెందిన 12 కుటుంబాలు చేరిక
- కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన డాక్టర్ ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: ఒక్క అవకాశం ఇవ్వండి నియోజకవర్గ రూపురేఖలు మార్చి చూపిస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టణంలో 72 కుటుంబాలు, జీప్ సెంటర్ కు చెందిన 12 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలోకి చేరారు. పట్టణంలోని అనిల్ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని పార్టీలో చేరిన వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే రాబోయే రెండు నెలల్లో టిడిపి అధికారంలోకి వస్తుందన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం అన్నారు. ప్రజా సంక్షేమమే తన ధ్యేయం అని మీ నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. వచ్చే సంపాదన దోచుకొని లండన్‌కి వెళ్లి పోవాలనే జగన్ ఆలోచన అయితే దూర దృష్టి కలిగిన నేత చంద్రబాబు నాయుడు అన్నారు. నియోజకవర్గ రూపురేఖలు మార్చేందుకు తాను ఐదు అంశాలు తీసుకున్నానని వెలుగొండ ప్రాజెక్టు, ఇంటింటికి త్రాగునీరు, నిమ్జ, ట్రిబుల్ ఐటీ, నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ నెరవేర్చడమే తన ముందు ఉన్న ధ్యేయం అన్నారు. ఐదు సంవత్స రాలలో వీటిని అమలు చేయకపోతే భవిష్యత్తులో ఎమ్మెల్యేగా పోటీ చేయను అన్నారు ఈ ఐదు అంశాలు అమలు చేయాలంటే కేంద్రం సహ కారం అవసరం అన్నారు. ఎన్నికలకు సమయం లేదు కాబట్టి ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పనిచేసి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లను, యారవ శ్రీనివాసులు, మార్నేని రామకృష్ణ, పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), సయ్యద్ మాలాలి, ఆకుపాటి వెంకటేష్, పందిటి హరీష్, షేక్. గౌస్ బాషా, మన్నం రమణయ్య, డివి మనోహర్, తిరివీది చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమమే ఎన్డీయే కూటమి లక్ష్యం

### - మాగుంట, ముత్తుముల సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న 35 బీసీ కటుంబాలు

అర్ధవీడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో బీసీల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ముందుకు అడుగులు వేస్తుందని అందులో భాగంగానే తెలుగుదేశం పార్టీ బీసీ డిక్లరేషన్‌ను ప్రవేశపెట్టిందని ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో



కొంగలవీడు పంచాయతీలోని చంద్రారెడ్డి పల్లె గ్రామానికి చెందిన 35 బీసీ కుటుంబాలు గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీసీ సోదరులంతా ఐక్యమత్యంగా పోరాడి గిద్దలూరు అసెంబ్లీ, ఒంగోలు పార్లమెంటు ఎంపీ స్థానాలకు అత్యధిక మెజార్టీ తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన చల్లా ఓబయ్య, బిల్లా రంగయ్య, బిల్లా రవి వార్డ్ మెంబర్, చాబోలు కాశన్న, శ్రీరాములు, రమణ, నారాయణ రెడ్డి, నాగేశ్వర రావు, కమాల్, కుసుమమ్మా, గంగాదేవి, చల్లా రాజా నరసింహులు, లక్ష్మీ దేవి, సుబ్బులు, లక్ష్మీ దేవి, సరస్వతి, సిద్దమ్మ, పిరమ్మ, సుమలత, ఈశ్వరయ్య, కసమ్మ, రమణమ్మ, పెద్ద సిద్దమ్మ, పద్మ, వెంకట లక్ష్మమ్మ, జయమ్మ, రాజమ్మ, కృష్ణవేణి, తోట శ్రీను, పీరమ్మ, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్

పంగులూరు, మేజర్‌న్యూస్: దేశ స్వాతంత్ర్యం కోసం,సామాజిక సమానత్వం కోసం,అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సంస్కరణవాది, భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ముప్పవరం లోని పార్టీ



కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రవికుమార్ విచ్చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేస్తూనే సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని చెప్పారు. దళితుల హక్కుల అమల్లో కీలక పాత్ర పోషించడంతో పాటు వారు విద్యావంతులుగా, ఆత్మాభిమానం కలిగిన వారిగా ఉండాలని జీవితాంతం పరితపించారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ నిర్వహించిన ప్రతి పదవితో వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మార్గదర్శి అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు,మందా నాగేశ్వరరావు, మందా అమోస్,పునూరి నరేంద్ర, కుక్క పల్లి ఏడుకొండలు , గరిమిడి జగన్మోహన్రావు,స్థానిక తెలుగుదేశంపార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సైకో పాలనకు చరమగీతం పాడాలి

### ఎమ్మెల్యే గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్ పిలుపు

సంతమాగులూరు, మేజర్ న్యూస్: సైకో పాలనకు రాష్ట్రంలో చరమ గీతం పాడాలని అభివృద్ధిని 20 సంవత్సరాలు వెనుకకు తీసుకువెళ్లిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఎమ్మెల్యే గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్ పిలుపునిచ్చారు. మండలంలోని చవిటి



పాలెం గ్రామంలో 5వ రోజు పర్యటించారు గ్రామంలోని టిడిపి అధికారంలోకి వస్తే జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తారని యువతకు భరోసా కల్పిస్తామని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు బాపట్ల పార్లమెంటు టిడిపి మహిళ కార్య నిర్వాహక కార్యదర్శి నాగు బోతు సుజాత మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ టిడిపి రాష్ట్ర కార్యదర్శి ధూపాటి ఏసోబు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో వైసీపీకి ఝలక్



**వైసీపీ కంచుకోటలో తెలుగుదేశం పంజా**

**టీడీపీలోకి వరుస చేరికలతో అధికార పార్టీకి గుబులు**

**మాగుంట, ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన అర్ధవీడు మాజీ ఎంపీపీ**

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండల వైసీపీకి తెలుగుదేశంపార్టీ గుబులు పుట్టిస్తుంది. మండలంలో టీడీపీలోకి వరుస చేరికలతో వైసీపీ కంచుకోటగా ఉన్న అర్ధవీడులో ప్రస్తుతం తెలుగుదేశం తన పంజా విసురుతూ ముందుకు దూసుకుపోతుంది. ఇటీవల వైసిపిని వీడిన ఎంపీపీ, మండల ముఖ్య నాయకుల బాటలోనే మండలంలోని మరి కొంతమంది ముఖ్య నాయకులు అధికారపార్టీకి గుడ్‌బై చెపుతున్నారు. శుక్రవారం సాయంత్రం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి కుమారుడు రాఘవరెడ్డి సమక్షంలో అర్ధవీడు వైసీపీ ముఖ్య నాయకుడు, మండల మాజీ ఎంపీపీ పాలుగుళ్ల పురుషోత్తమరెడ్డి, తన ఆధ్వర్యంలో ఒక వైస్ సర్పంచ్, ఇద్దరు వార్డు మెంబర్లు, 100 కుటుంబాలతో సహా అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాగుంట రాఘవరెడ్డి టీడీపీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అర్ధవీడు మండలంలో వైసీపీ కీలక నేతలు టీడీపీలోకి రావటం, మండలంలో అధికార పార్టీకి కునుకు లేకుండా చేస్తుందని, వైసీపీ కంచుకోటలో తెలుగుదేశం జెండా పాతటం ఖాయమంటు న్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన అర్ధవీడు వైస్ సర్పంచ్ సిరివెళ్ల బాలయ్య, వార్డ్ మెంబర్ మద్దెల గాలెమ్మ, మద్దెల చిన్న సుబ్బారాయుడు, వర్రా రాములు, షేక్ వలి, కీర్తి, వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్ తోట చిన్నసుబ్బ రాయుడు, ఓర్సు రమణయ్య, చందా రంగ సుబ్బయ్య, దూదేకుల ఖాసీం పీరా, రేగలగడ్డ గోపి, ముక్కు శ్రీరాములు, వర్రా శ్రీనివాసులు, రెడ్డిచెర్ల చిన్నన్న, దేవరాజుగట్టు శ్రీను, దిబ్బగాళ్ల సాయి, దేవరాజుగట్టు ఏడుకొండలు, కీర్తి (ఆటో), వెంకటేశ్వర్లు, దిబ్బగాళ్ల నెమిలిగుండం కీర్తి రమణ, దిబ్బగాళ్ల రంగప్రసాద్, పాలిశెట్టి రంగస్వామి, మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డా. బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

**జయంతిలో ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఘన నివాళి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ అన్నారు. జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ దేశ స్వాతంత్రోద్యమం, సామాజిక సంస్కరణోద్యమాలు ద్వారా విశిష్టమైన స్థానాన్ని పదిల పరుచుకున్నార న్నారు. సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన సమసమాజ స్థాపనకు పాటుపడిన కృషీవలుడని, మంచి నాయకుడిగా ప్రజల మనసుల్లో చిర స్మరణీయుడ య్యాడన్నారు. అలాంటి మహనీయుని ఆదర్శాలను పాటిస్తూ సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, కనిగిరి డిఎస్పీ రామరాజు, దర్శి డిఎస్పీ అశోక్ వర్ధన్, ఏఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, సీఐలు, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైకాపా ప్రభుత్వం'



కనిగిరి, మేజర్‌న్యూస్: వైసీపీ 5 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని టీడీపీ జనసేన నాయకులు విమర్శించారు. జనసేన పార్టీ మన పార్టీ కొన్ని త్యాగాలు చేయాలన్నారు. జనసేన డిసైడింగ్ ఫ్యాక్టర్ అని పేర్కొన్నారు. రాష్ట్ర బాగుంది కోసం పవన్ కళ్యాణ్ త్యాగం చేసిన నాయకుడని చెప్పారు. జనసేన బలమైన పార్టీగా ఎదగాలంటే బలంగా పనిచేయాలని కోరారు. చంద్రబాబును అక్రమ కేసులో జైలులో పెట్టిన సమయంలో జనసేనాని ఎటువంటి షరతులు లేకుండా మద్దతుగా నిలవడం అభినందనీయం అన్నారు. ఇప్పటి నుంచి గెలుపు కోసం బూత్‌స్థాయి నుంచి కష్టపడాలని తెలిపారు. ఈ40రోజులు అందరం కష్టపడదాం విజయం సాధిద్దాం అన్నారు. కనిగిరి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి అయినటువంటి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కనిగిరి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కమిటీ సమావేశం కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు బాలనాగేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, జిల్లా కార్యదర్శి రహీముల్లా, సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాస్ రమేష్, ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి రామిశెట్టి సునీల్ కుమార్, పామూరు మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండలు, పీసీపల్లి మండల అధ్యక్షులు బండారు రాజు, వెలిగండ్ల మండల అధ్యక్షులు ప్రవీణ్, హనుమంతునిపాడు మండల నాయకులు ఆకుపాటి వెంకటరావు, కనిగిరి నియోజకవర్గ జనసేన కార్యకర్తలు, జన సైనికులు పాల్గొన్నారు.

## మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు మౌలిక వసతులు కల్పిస్తున్నాం: డీఈవో సుభద్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్: మూల్యాంకన కేంద్రం లో ఉపాధ్యాయులకు మౌలికవసతులు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.సుభద్ర తెలిపారు. శుక్రవారం డిఆర్ఆర్ఎంఎం హైస్కూల్ నందు పరీక్ష విభాగ సహాయ కమిషనర్ కే. శివకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రంలో కావాల్సిన మౌలిక వసతులు త్రాగు నీటి సౌకర్యం భోజన వసతి వంటి కల్పించామని, ఉపాధ్యాయులు మూల్యాంకన కేంద్రాల్లో క్రమశిక్షణతో మెలగ వలసిన బాధ్యత ఉంద న్నారు. పాఠశాలలో ఏ విధంగా విద్యార్థులు క్రమశిక్షణలో ఉండాలో నేర్పుతామో, మూల్యాం కనంలో ఉపాధ్యాయులకు కూడా క్రమశిక్షణతో ఉండాలన్నారు. జిల్లాకు దాదాపూర్ 1,92,000 జవాబు పత్రాలు వచ్చాయని రోజుకు సుమారు 25000 జవాబు పత్రాలు చొప్పున ఎనిమిది రోజులపాటు మూల్యాంకనం జరుగుతుంద న్నారు. 5వతేదీ ఎన్నికలకు సంబంధించి ఉపాధ్యాయులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి సుమారు 426 మంది వెళ్లడం జరిగిందని, అందువలన కేవలం 18000 జవాబు పత్రాలు మాత్రమే రుద్దడం జరిగిందన్నారు. మూల్యాంక నానికి గైర్హాజరైన ఉపాధ్యాయులకు దాదాపు 20074 మందికి మెమోలు జారీ చేశామని, దీంతో అప్పటివరకు వివిధ కారణాలు, కుంటి సాకులు చెప్పి గైర్హాజరైన వారంతా ఒక్కసారిగా మూల్యాంకనానికి హాజరయ్యా రన్నారు. మూల్యాంకన కేంద్రంలో మూమెంట్ రిజిస్టర్ ఏర్పాటు చేసి ఆలస్యంగా వచ్చిన వారిని పేర్లు నమోదు చేసుకుని రెండోసారి ఆలస్యం కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నా మన్నారు. ఏడవ తేదీ రెండో విడత ఎన్నికల శిక్షణ కార్యక్రమం కూడా ఉందని అందువలన 8వ తేదీ సాయంత్రానికి మూల్యాంకణాన్ని ముగించే విధంగా మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది అన్నారు.

ఈ కార్యక్రమంలో పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కే శివకుమార్, డిసిఈబి కార్యదర్శి వై.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి కార్యాలయంలో బాబుజగజ్జీవన్‌రామ్ 116వ జయంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొని ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించి ఆయన సేవలను గుర్తుచేశారు.

ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త, బాబుజీగా ప్రసిద్ధుడు. సుదీర్ఘకాలంగా భారత పార్లమెంటేరియన్ గా 40 సంవత్సరాలు పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారని అన్నారు. అంటరాని వారికి సమానత్వం కోసం ఆయన జీవితము అంకితం చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. దళితుల ఆశాజ్యోతి, కార్మిక పక్షపాతి, బాబుజీని స్ఫూర్తిగా తీసుకొని అణగారిన వర్గాలకు అండగా నిలుద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, కార్యనిర్వాహక కార్యదర్శి పొల్లా నరసింహారావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కనకం వెంకటరావు, కార్యనిర్వాహక కార్యదర్శి బెల్లీ శ్రీనివాసరావు, కే.కేమిట్ల మండల అధ్యక్షులు మొరబోయిన బాబూరావు, జిల్లా టిఎన్టియుసి అధ్యక్షులు కొక్కెర నాగరాజు, బత్తుల వెంకటేష్, సుధాకర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10న పొదిలిలో బీసీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా బీసీల ఆత్మగౌరవ సభను ఈనెల 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు పొదిలిలోని శ్రీ మంజునాథ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకాశం జిల్లా బలహీన వర్గాల సమాఖ్య తెలిపింది. ఈ బలహీనవర్గాల ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథిగా తెలుగు దేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసుకుని, ఒంగోలు పార్లమెంట్లోని అన్ని నియోజక వర్గాల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడానికి బలహీన వర్గాల కార్యాచరణను నిర్ణయించుకోవడానికి బలహీనవర్గాలంతా సమావేశం కావాలని నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు. ఈ బీసీల ఆత్మగౌరవ సభ కు జిల్లాలోని బలహీన వర్గాలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా ప్రకాశం జిల్లా బలహీన వర్గాల సమాఖ్య పిలుపునిచ్చింది.

## ఎండ తీవ్రతకు మంచి నీళ్ళు ఎక్కువగా త్రాగాలి

**ప్రకాశం భవనంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ దినేష్‌కుమార్**

ఒంగోలు,మేజర్‌న్యూస్: ఎండలు పెరుగుతున్నందున శరీరం డిహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఇందుకోసం మంచినీరు ఎక్కువగా తాగాలని ఆయన సూచించారు. కలెక్టరేట్ యంత్రాంగం నిర్వహణలో ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, స్థానిక సంస్థల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగానూ చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఆర్. శ్రీలత, కలెక్టరేట్లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## టీడీపీ నుంచి 15 కుటుంబాలు వైసీపీలో అన్నా సమక్షంలో చేరిక



పొదిలి రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని తుమ్మగుంట గ్రామంలో టిడిపికి చెందిన 15 కుటుంబాలు శుక్రవారం మార్కాపురం నియోజకవర్గ వైసి పి అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో వైసిపి తీర్థపుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువాలు వేసి అన్న వెంకట రాంబాబు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు విజయానికి కృషి చేస్తామన్నారు. పార్టీ లో చేరిన వారిలో ఏండ్లూరి యోను, ఎండూరి సారయ్య, ఏండ్లూరి శాంసన్, ఏండ్లూరి మత్తయ్య, కుంచం రోశయ్య, కుంచం రమేష్, కుంచం నగేష్, జి. రూపేష్, ఎర్రగుంట్ల మరియమ్మ, ఏండ్లూరి పోలయ్య, కుంచెం బాలమ్మ, ఎండూరి అమృ త్, ఏండ్లూరి ఇశ్రాయేలు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో తుమ్మ గుంట సర్పంచ్ అంబవరపు నారాయ ణరెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి గొల మారి చెన్నారెడ్డి, మర్రిపూడి ఎంపీపీ వెంక ట్ రెడ్డి, జిల్లా నాయకులు ఆవుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేమంతా సిద్ధం సభా ప్రాంగణంలో చెవిరెడ్డిని మర్యాదపూర్వ నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని దొనకొండ అడ్డరోడ్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టనున్న మేమంతా సిద్ధం సభ ప్రాంగణంలో శుక్రవారం ఒంగోలు పార్లమెంట్ వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని వైకాపా నగర పంచాయతీ అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్ బేగం, మండల మహిళా నాయకురాలు దోర్నాల వరలక్ష్మమ్మ, ఉడుముల పిచ్చిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## మూకుమ్మడిగా వాలంటీర్లు రాజీనామా



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: 15 మంది వాలంటీర్లు మండలంలోని రాంబట్ల వారి పాలెం పంచాయతీ పరిధిలో రాజీనామా చేసినట్లు మండల అభివృద్ధి అధికారి అద్దంకి శ్రీనివాస్ మూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాలంటీర్లు రాంబట్లపాలెం పంచాయతీ కార్యదర్శి జి. మురళీకృష్ణ కు రాజీనామ పత్రాలను అందజేసినట్లు ఆయన తెలిపారు. రాజీనామాలను ఆమోదించినట్లు ఆయన తెలిపారు.

## గొట్టిపాటి తొలి అడుగు నవశకానికి నాంది



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియో జకవర్గం కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి రాజకీయ తొలి అడుగు నవశకా నికి నాంది అని టిడిపి శ్రేణులు అంటున్నారు. గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ నిన్నటి నా ప్రచార ప్రారంభ మహోత్సవానికి తరలివచ్చి నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదములు తెలియచేశారు. నాపై చూపిన ప్రేమ, అభిమానాలకు అభివృద్ధి రూపంలో రుణం తీర్చుకుంటాను అని మాట ఇస్తున్నాను అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి టీడీపీ కూటమిని గెలిపించండి





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రచారం ప్రారంభించిన శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ మండల పరిధిలోని పేటేరు గ్రామంలో తెలుగుదేశం ఉమ్మడి కూటమి ఎన్నికల శంఖారావం పూరించి ప్రచారం నిర్వహించారు. తొలుత పేటేరు గ్రామంలోని అభనాంజినేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. గ్రామంలో ఎల్‌ఈడి స్క్రీన్లతోనూ, కళాకారుల డప్పులు ప్రదర్శనలతో ప్రచార పర్వంను నిర్వహిస్తూ, కార్యకర్తలను ఉత్సాహ పరుస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి గ్రామ ప్రజలందరికీ వివరిస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని భారీ మెజారిటీతో గెలిపించి రాష్ట్రన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని గ్రామంలోని వాడ వాడాలా అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీతోనే భావితరాలకు భవిష్యత్ ఉంటుందని, ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ కరపత్రాలు పంచుతూ మహాశక్తి పథకాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా సంక్షేమ పథకాల క్రింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 3 గ్యాస్ సీలిండర్లు, తల్లి వందనం కింద ప్రతి విద్యార్థి కి ఏడాదికి రూ.15,000 లు, ఆడబిడ్డ నిధి కింద నెల నెల రూ.1,500 లు అందించటం జరుగుతుందన్నారు. రైతులకు అన్నదాత పథకము కింద ఏడాదికి రూ.20 వేలు, ఇంటింటికి కుళాయిలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రతినెలా రూ.3000 లు ఉద్యోగం వచ్చే వరకు అందిస్తామని హామీ ఇచ్చారు. యువత కు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి, అలాగే పేదలను అభివృద్ధిలోకి తీసుకెళ్లే పూర్ టు రిచ్ పథకము, బీసీ సంరక్షణ చట్టం, తదితర పథకాల గురించి ఇంటింటికి వివరించారు. బటన్ నొక్కి ప్రజలను నెత్తిన పన్నుల బాదుడు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ ను వచ్చే ఎన్నికల్లో ఓటు బటన్ నొక్కి గద్దె దింపాలని గ్రామ ప్రజలను కోరారు. యువతకు ఉపాది కల్పించడమే టిడిపి లక్ష్యమని, మహిళల అభివృద్ధి ధ్యేయమని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలగాలంటే కేవలం టిడిపి తోనే సాధ్యమని హామీ ఇస్తూ అమూల్యమైన రెండు ఓట్లును ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థికి, రెండవది బాపట్ల ఎంపీ అభ్యర్థి టి. కృష్ణ ప్రసాద్ ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భట్టిప్రోలులో వరికూటి అశోక్ బాబు ప్రచారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి మరల ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏ ఊరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు కోరారు.మండల కేంద్రమైన భట్టిప్రోలులో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా స్థానిక శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి(రథం) దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని,ఎమ్మెల్యేగా తను అక్కడ మెజార్టీతో ఎన్నికయ్యేలా స్వామివారి దీవెనలు కోరారు.అనంతరం పార్టీ శ్రేణులతో కలిసినేను బజార్లో,బట్టువారి రామ మందిరం వీధి సంకట వారి వీధి,వడ్డెర్ల కాలనీ,రైతా ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ రూపొందించిన కర పత్రాలను అందించి, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే ప్రతి ఒక్కరూ జగన్మోహన్ రెడ్డి అండగా ఉండాలని ఆయనఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ ధారా రవికిరణమయి చన్నయ్య,ఎంపీపీ రావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు,జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కర్ ఈ బాలాజీ,నాయకులు కుందేటి రమేష్,కౌతరపు పిచ్చియ్య శాస్త్రి,సూరేపల్లి భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్ పర్సన్లు గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు,గుమ్మడి సాంబశివరావు,వేల్పూరి చిన్నారి,వేల్పూరి నాగేశ్వరరావు,ఏం ఏ రహమాన్,కౌతరపు పద్మావతి తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.అనంతరం భారత మాజీ ఉప ప్రధాని,స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త,డాక్టర్ బాబు జగజ్జీవన్ రావ్ 117వజయంతికార్యక్రమాన్నిస్థానిక ఎస్సీ కాలనీలో అశోక్ బాబు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలు వేసి నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా: గొట్టపాటి లక్ష్మి



దొనకొండ, మేజర్‌న్యూస్: టిడిపి కార్యకర్తలో ఒకరినై ఎల్లప్పుడూ అండగా ఉంటానని దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని పడమర లక్ష్మీపురం గ్రామంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్ర మంలో పాల్గొనడానికి వెళ్తున్న గొట్టేపాటి లక్ష్మి ఆమె భర్త కడియాల లలిత్ సాగర్‌కు తెలుగుదేశం పార్టీ కార్యాల యం వద్ద నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి శాలువా పూలమా లలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కోసం అందరం కష్టపడి పని చేసి దర్శి నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగురవేద్దామన్నారు. అనంతరం మండ లంలోని పడమర లక్ష్మీపురంలో నూతన రామాలయంలో విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీపురం గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.

## సిద్ధం సభ జయప్రదం చేయండి



దొనకొండ, మేజర్‌న్యూస్: ఈనెల ఏడవ తేదీన మార్కాపురం నియోజకవర్గంలోని కొనకలమిట్ల, పొదిలి అడ్డరోడ్డులో జరగనున్న మేము అంతా సిద్ధం సభను జయప్రదం చేయాలని దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేసి ఈనెల 7, 8 తేదీల్లో జరుగు సిద్ధం సభలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని పడమర లక్ష్మీపురం గ్రామంలో నూతన రామాలయంలో విగ్రహ ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ కాపా రమణారెడ్డి, మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, గుంటూరు పోలయ్య, ఐలూరి శ్రీనివాస్ రెడ్డి, వీరపునేని చెన్నయ్య, అజయ్, రమణ, పత్తికొండ వెంకటసుబ్బయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్సిల్ ఆఫీసు, గోడౌన్లో తనిఖీ చేసిన జిల్లా పోలీస్



బాపట్ల మేజర్ న్యూస్ రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి కావాల్సిన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.ముందస్తు రక్షణ పరమైన చర్యలలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు ఏప్రిల్ 5న శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్సిల్ కార్యాలయాలు, కొరియర్ సర్వీస్ సెంటర్ లను, ఆన్లైన్ డెలివరీ పాయింట్ లను జిల్లాలోని పోలీస్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసినారు. నిర్వహిస్తున్న రికార్డులను, పార్సిల్ సామాగ్రిని, వస్తువులను పరిశీలించి, యాజమాన్యానికి విధులు నిర్వహించే సిబ్బందికి పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం అన్ని కోణాలలో పటిష్ట భద్రత పరమైన చర్యలను తీసుకుంటున్నామన్నారు. వాహనాల తనిఖీ, బైండోవర్ లు, సాయుధ దళాలతో ఫ్లాగ్ మార్చ్, గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా కొరియర్, పార్సిల్ ల ద్వారా కూడా అక్రమ నగదు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగించే వస్తువులు, ప్రజలను ఆకర్షించడానికి ఉపయోగించే వస్తువులు రవాణా జరిగే అవకాశం ఉన్నది కనుక, ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాలోని కొరియర్, పార్సిల్ కార్యాలయాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పార్సిల్ కార్యాలయాలు, కొరియర్ సర్వీస్ సెంటర్ లను, ఆన్లైన్ డెలివరీ పాయింట్ ల యాజమాన్యం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రతి పార్సిల్ ని తనిఖీ చేసిన తర్వాతే వాటిని రవాణా చేయాలన్నారు. ఎవరు ఎక్కడికి పార్సిల్ పంపిస్తున్నారు, పార్సిల్ పంపిస్తున్న వారి పూర్తి వివరాలు, పార్సిల్ చేసి పంపిస్తున్న సామాగ్రి ఏమిటి అను పూర్తి వివరాలను రికార్డులలో క్షుణ్ణంగా నమోదు చేయాలన్నారు. నగదు, ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి ఉపయోగించే వస్తువులు, ఇతర ఏవైనా అనుమానిత వస్తువులు రవాణా చేయవలసి వస్తే వాటికి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజే యాలన్నారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగటానికి అన్ని విధాల ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటు న్నామని,దీనికి ప్రజలు కూడా పూర్తిగా సహకరించాలని, ఏదైనా అనుమానాస్పదంగా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

## మేము సిద్ధం బస్సు యాత్ర సభస్థల ఏర్పాట్ల పరిశీలన

పొదిలి మేజర్ న్యూస్ : పొదిలి మార్కాపురం రహదారిలోని దొనకొండ అడ్డరోడ్డు వద్ద సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరయ్యే మేము సిద్ధం 7న బస్సు యాత్ర సభ ఏర్పాట్లను శుక్రవారం మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు వైకాపాఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు నాయకులతో కలిసి పరిశీలించారు. సభా స్థలాన్ని కలియ తిరిగి నిశితంగా పరిశీలించారు. వాహనాలు వాహనాలు నిలుపుదల చేసే ప్రాంతాలను, సభకు వచ్చే కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ఉందని నాయకులకు సూచనలు చేశారు. వీరితోపాటు ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి,రాష్ట్ర వైకాపా కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, టీజే సుధాకర్ బాబు, కనిగిరి దర్శి వైకాపా అభ్యర్థులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు పి డి సి సి బ్యాంక్ చైర్మన్, సంతనూతలపాడు అభ్యర్థి మెరుగు నాగార్జున, ఎర్రగొండపాలెం అభ్యర్థి తాడిపర్తి చంద్రశేఖర్, దద్దాల నారాయణ, కొనకనమిట్ల, మరిపూడి ఎంపీపీలు మోరబోయిన మురళీకృష్ణ, వాకా వెంకటరెడ్డి , జడ్పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, వైకాపా కొనకనమిట్ల మండల కన్వీనర్ మోర శంకర్ రెడ్డి పొదిలి పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్ బేగం, పొదిలి మండల అధ్యక్షులు దుగ్గెముపూడి శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మంచి కల చిన్న కోటేశ్వరరావు, నాయకులు ఉడుముల గురవారెడ్డి కామసాని వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ పెద్ద వెంకటరెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి వెలిగండ్ల సర్పంచ్ పాతకోట వెంకటరెడ్డి నాయకురాలుదోర్నాల వరలక్ష్మి, పిచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.





### పోలేరమ్మ అమ్మవారి వార్షికోత్సవంలో ఎంఎం కొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామం పోలేరమ్మ తల్లి వార్షికోత్సవ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అర్థ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీ సుధారాణి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ దేశానికి చేసిన సేవల గురించి కొనియాడారు. ఏ మంత్రి పదవి ఇచ్చినా సమర్థవంతంగా నిర్వహించారని, ఫలితంగా ఆయన ఉప ప్రధానమంత్రి స్థాయికి చేరుకో గలిగారని, అలాగే విద్యార్థులు కృషి, పట్టుదలతో ఏ స్థాయి కైనా చేరుకోవచ్చని తెలిపారు. మనందరికీ ఇలాంటి జాతీయ నాయకులు ఆదర్శప్రాయులని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



### టిడిపిని వీడి వైసీపీలో చేరిన 40 కుటుంబాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దిగువమెట్ట తండాకు చెందిన 40 కుటుంబాలు టిడిపిని వీడి వైసీపీలో చేరాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి



దిగువమెట్ట తాండ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కుందూరు నాగార్జున రెడ్డి సమక్షంలో 40 కుటుంబాలు టిడిపిని వీడి వైసీపీలో చేరాయి. గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే మళ్లీ 2024 ఎన్నికలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపిస్తాయని నాగార్జున రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు సర్పంచ్, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య సూరేవంశావళి నిత్యవసర సరుకులు పంపిణీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు ఆర్యవైశ్య సూరే వంశావళి (ఆధ్యాత్మిక ధార్మిక సామాజిక సేవా సంస్థ) ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల స్కూల్ పిల్లలకు నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా ఆర్యవైశ్యులు నరవ గ్రామం నారాపురం సుబ్బ రంగయ్య తన సొంత



నిధులతో ఆర్యవైశ్య సూరే వంశావళి అధ్యక్షులు సూరే నాగేశ్వరరావు టీం చేతుల మీదుగా ఇప్పించడం జరిగినది. వారికి ఆర్యవైశ్య సూరే వంశావళి అధ్యక్షులు సూరే నాగేశ్వరరావు టీం తరఫున ప్రత్యేక అభినందనలు తెలపడం జరిగినది. అదేవిధంగా మన ఆర్యవైశ్యుల్లో ఎవరైనా సేవా కార్యక్రమం చేయాలి అని అనుకున్న వారు మా టీమ్‌కు తెలిపినచో ముందు ఉండి మేము వారికి సేవ కార్యక్రమం నిర్వహించారు. నూతన కమిటీ ద్వారా ఈ సంవత్సరం మంచి సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయకరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సూరే వంశావళి అధ్యక్షుడు సూరే నాగేశ్వరరావు, సెక్రెటరీ సూరే వేణుగోపాల్, కోశాధికారి సూరే శ్రీనివాసరావు, మాజీ కోశాధికారి సూరే రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

### శాంతి భద్రతల పరిరక్షణకై కవాతు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ప్రజలు తమకున్న ఓటును నిర్భయంగా సద్వినియోగం చేసుకోవచ్చని వేటపాలెం ఎస్సై జి సురేష్ సూచించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని గవినివారిపాలెం గ్రామంలో డీఎస్పీ బి ప్రసాద్ సూచనల మేరకు గ్రామీణ సీఐ ఎస్ సత్యనారాయణ ఉత్తర్వుల మేరకు ఎస్సై జి సురేష్ కేంద్ర బలగాలు మరియు పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేసి, ఎటువంటి గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా పోలీసు బలగాలు ప్రజలకు అండగా ఉంటాయని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రత్యేక సిబ్బంది పాల్గొన్నారు.

### యానాది సంఘాల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర కమిటీ ప్రతినిధుల పలు యానాది కాలనీల లో పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండలంలో యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి



సంజీవరావును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాకూటమి రాష్ట్ర అధికార ప్రతినిధి యాకసిరి నరసింహారావు, రాష్ట్ర కోశాధికారి చలంచల ప్రసాదు, మహాకూటమి రాష్ట్ర ప్రచార కార్యదర్శి అద్దంకి అంకారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు నంబూరు నాగయ్య, రామన్నపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కంతేటి రమణ, మహాకూటమి యువత ఇండ్ల సుబ్బారావు, బాపట్ల వెంకటరావు, గంధం నరేష్, ఎల్లంపల్లి దాస్ తదితరులు పాల్గొన్నారు.

### దళితుల అభ్యున్నతికి పాటుపడిన మహెూన్నత వ్యక్తి జగ్జివన్ రామ్

కనిగిరి, మేజర్‌న్యూస్: దళితుల అభ్యున్నతికి పోరాడిన నిత్య కృషీ వలుడు బాబు జగ్జివన్ రామ్ అని టీడిపి ఎమ్యెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఉప ప్రధాని బాబు జగ్జివన్ రామ్ జయంతి సంధర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే మరో వైపు సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ సామజిక విప్లవ యోధుడు బాబూ జగ్జివన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మనేని వెంకటరెడ్డి, గోనా ప్రతాప్, బుల్లా బాలబాబు, చింతలపూడి తిరుపాలు, వివిఆర్ మనోహరరావు, షేక్ షరీఫ్, గుడిపాటి ఖాదర్, జక్రయ్య, లక్ష్మయ్య, రిజ్వాన్, అరుణ, వాజిదా, తులసి, పార్వతి, దొరసాని, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



### కరణం వెంకటేష్‌చే జగజ్జీవన్‌రామ్ జయంతి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. స్థానిక కామధేను కాంప్లెక్సు ఎదురుగా ఉన్న జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి కరణం వెంకటేష్‌బాబు శుక్రవారం పూలమాలలు వేసి, ఘన న నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ మాజి ఉప ప్రధానికి దేశ ప్రజలకు విశేష సేవలందించిన మహోన్నత నాయకుడు బాబు జగజ్జీవన్‌రామ్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, కోండ్రు బాబ్జి, బొనిగల జైసన్‌బాబు, మున్నంగి అరుణ్, శిఖా సురేష్, రావినూతల నాగేశ్వరరావు, దుడ్డు సైమన్, దుడ్డు గిరి, డొక్కా ప్రవీణ్, అమర్తపూడి రమాదేవి, రాజేష్, తేళ్ళ మోషే, తేళ్ళ రాంబాబు, బుడంగుంట్ల లక్ష్మినరసయ్య, దాసరి శ్రీకాంత్, ఒంటరి మనోహర్‌బాబు, డొక్కా బబ్లూ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



### షేక్ జిలానిచే జగజ్జీవనరామ్ జయంతి

చీరాల, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమర యోధుడు అయిన భారత మాజి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ జయంతిని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని ఘనంగా నిర్వహించారు. స్థానిక కామధేను కాంప్లెక్సు సమీపంలో ఉన్న జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి శుక్రవారం షేక్ జిలాని పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా షేక్ జిలాని మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, అంటరాని తన నిర్మూలనకై తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం ఆయన వాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ భాష, షేక్ రబ్బాని, షేక్ బాజి, షేక్ అబ్దుల్ ఖాజా, షేక్ ఇబ్రహీం, షేక్ నన్నే తదితరులు పాల్గొన్నారు.



### వృద్ధాశ్రమంలో షుగర్ క్యాంపును సందర్శన

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట గ్రామపంచాయతీ పరిధిలోని నీలకంఠపురం అనాధ వృద్ధ శరణాలయంలో నిర్వహించిన మెడికల్ క్యాంపును ప్రముఖ మెరైన్ ఇంజనీర్, రిటైర్డ్ కెప్టెన్, సుప్రీంకోర్టు న్యాయవాది బి.వృద్ధాశ్రమంలో షుగర్ క్యాంపును సందర్శించిన సుప్రీంకోర్టు న్యాయవాది బికే సుబ్బారావు సందర్శించారు. ఈ సందర్భంగా అనాధ పేషెంట్లకు ప్రతినెలా మొదటి శుక్రవారం జరుపబడే సత్రం రజనీ కుమార్ స్మారక ఉచిత మధుమేహ వ్యాధి చికిత్స మెచ్చ తగినదని, మధుమేహంతో బాధపడే పేషంట్లకు పరీక్షలు నిర్వహించి మందులను అందించడం గొప్ప విషయంగా భావిస్తున్నానని కొని యాడారు. షుగర్ వ్యాధి కలిగిన పేషెంట్లకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహక కమిటీ సుబ్బారావుకు చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ.శంకర్ రెడ్డి, డాక్టర్ బి. బద్రీనాథ్, ఆశ్రమ కన్వీనర్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వర రావు, ఆశ్రమ కమిటీ అధ్యక్షులు గుత్తి విశ్వేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సేవాగుణం కలిగిన అన్నా రాంబాబును గెలిపిద్దాం

## - ఎన్నికల ప్రచారంలో కృష్ణచైతన్య





మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రజలకు మంచి చేయాలనే సేవాగుణం కలిగిన తన తండ్రి అన్నా రాంబాబుని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి మార్కాపురం అభివృద్ధికి పాటుపడదామని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య కోరారు. శుక్రవారం మార్కాపురం పట్టణంలోని 5వ వార్డులోని హరిజనవాడ చెన్నకేశవస్వామి గుడి లైన్ ప్రాంతాలోని ప్రతి ఇంటింటికి తిరిగి మార్కాపురం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అన్నా రాంబాబుని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా తనయుడు మాట్లాడుతూ సొంత నిధులతో పలువురికి సహాయం చేసిన మహోన్నతమైన వ్యక్తి అన్నా రాంబాబుకి మార్కాపురం ప్రజలందరూ అండగా ఉండి భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. మార్కాపురం పట్టణ అభివృద్ధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేయడం ద్వారా మన పట్టణ అభివృద్ధికి పాటుపడదామని కోరారు. పెత్తందారులందరూ ఏకమై సీఎం జగనన్న ను ఓడించాలని చూస్తున్నారని వారి ఆటలు ఇకసాగవని ప్రజలే వారికీ తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. ప్రజలకు మేలు చేసేందుకు జగనన్న చేస్తున్న కృషిని ప్రజలేవరూ మరువలేనిదన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో తిరిగి జగనన్నను సీఎంగా ఎన్నుకోవడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తన తండ్రి గెలుపుకోసం మండుటెండను సైతం లెక్కచేయకుండా కృష్ణ చైతన్య మార్కాపురంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే అన్నా తనయుడుని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో ఇంటూరి దంపతులు

## - అడుగడుగునా ఇంటూరి దంపతులకు జననీరాజనం

## - ఇంటూరి ప్రచారానికి భారీగా మద్దతు తెలుపుతున్న మహిళలు



కందుకూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీని బలపరిచి, సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతూ కందుకూరు నియోజకవర్గ టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఆయన సతీమణి సౌజన్య, శుక్రవారం సాయంత్రం కందుకూరు పట్టణంలోని 1వ వార్డు యర్రగుంటపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఇంటూరి దంపతులిద్దరూ మొదటిసారి ఎన్నికల ప్రచారానికి రావడంతో, స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చి వారికి ఘన స్వాగతం పలికారు.





ముందుగా స్థానిక రామాలయంలో వారిద్దరూ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి ఇంటి సభ్యుడు, ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను గమనించి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కందుకూరు ప్రాంతంలో పుట్టి పెరిగిన తనకు ఈ ప్రాంత సమస్యలపై పూర్తి స్థాయి అవగాహన ఉందని గుర్తు చేసిన నాగేశ్వరరావు... ఎప్పుడూ అందుబాటులో ఉండేది లోకల్ అభ్యర్థి అనే విషయాన్ని గమనించాలని కోరారు.

శుక్రవారం ఉదయం ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య, పట్టణంలోని 31, 32 వార్డుల పరిధిలోని అరవై అడుగుల రోడ్డులో ప్రచారం చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో... పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, వార్డు అధ్యక్షులు తుమాటి ప్రసాద్, ముప్పవరపు వేణు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు నాయకులు ధనేకుల ప్రసాద్, ముచ్చు వేణు, ముచ్చు రామకోటయ్య, ముచ్చు ప్రసాద్, పులి నాగరాజు, కండ్రా మాలకొండయ్య, గడ్డం మాలకొండయ్య, పొడపాటి మాధవరావు, మర్రిపూడి శ్రీను, తుమాటి బ్రహ్మానాయుడు, సింగయ్య, వెంకటేశ్వర్లు, మేకల శివ, ముచ్చు రామకోటయ్య, దత్తు, దాసరి కృష్ణ, పందిళ్ళ సురేష్, బాపట్ల మల్లికార్జున, ముచ్చు మల్లికార్జున, భార్గవ్, ఉదయ్, రాఘవ, నరసింహం, బాలకోటయ్య, కోటయ్య, మహేష్, రమేష్, మహేంద్ర, వెంకటేశ్వర్లు, రాజేష్, తనుబుద్ధి శివ, రుద్రబోయిన రామరాజు, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి రాజేంద్రప్రసాద్, చుండూరు శ్రీను, సవిడి బోయిన వెంకటకృష్ణ, ముట్టే రామారావు, కాకుమాని మాల్యాద్రి, గుర్రం మల్లికార్జున, దివి శ్రీనివాసులు, గుమ్మా శివ, మచ్చ మనోహర్, చుంచు వేణు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కూటమికి యంఆర్పీఎస్ మద్ధతు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం సిఎస్ పురంలోని జానపాటిరాజా కాంప్లెక్స్ నందు జరిగిన టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి నాయకుల సమావేశం టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశానికి మండల మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి నాయకులు జె.పి రాజు పాల్గొని టీడీపీ కూటమి విజయానికి యంఆర్పీఎస్ శక్తివంచన లేకుండా విస్తృత ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన టీడీపీ కూటమి నాయకుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ మండలంలో అధిష్టానం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ప్రచారానికి నాలుగు క్లస్టర్లుగా బృందాలుగా ఏర్పడి సూపర్ సిక్స్ పథకాలు ప్రతిఇంటికి అందించాలని అదేవిధంగా రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో విజయ ప్రభంజనం సృష్టించడానికి ప్రతిఒక్కరు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి సూపర్ సిక్స్ పథకాలు ఇతర పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలుగుదేశం కూటమి అభ్యర్థులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గెలుపు లక్ష్యంగా భారీమెజారిటీ సాధించడానికి కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా టీడీపీ కూటమికి మద్దతు తెలిపినందుకు యంఆర్పీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బిజెపి, యంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి

## - ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఘన స్వాగతం పలికిన మండల నాయకులు కార్యకర్తలు కనిగిరి నియోజకవర్గం హనుమంతుని మండలంలోని వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కొరకు ఏర్పాటు చేసిన "చెవిరెడ్డి ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి



డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్ ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు, కనిగిరి వైసీపీ అభ్యర్థి డా.దద్దాల నారాయణ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గాయం సావిత్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్‌ని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర రెడ్డి



కార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైయం ప్రసాద్ రెడ్డి, ఆస్ట్రేలియా పార్టీ విభాగం కన్వీనర్ చింతలచెరువు సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ సావిత్రి గారు పార్టీ అధ్యక్షులు ఎక్కంటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొదమల బెంజిమెన్, మరో వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభా, మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు గాయం బలరాం రెడ్డి, గాయం ఈశ్వరమ్మ, జేసీసీ కన్వీనర్ మది తిరపతయ్య యాదవ్, యువ నాయకుడు భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు గురు ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కష్టాల బేబీ బాలాజీ, ఆదినారాయణ, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో తెల్లబాడు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డవరం శివారు తెల్లపాడు గ్రామంలో శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు సంతనూతలపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, 2024 తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి.ఎన్.విజయకుమార్ పాల్గొన్నారు. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా మణులు పూలతో విజయ్ కుమార్‌ని అఖండ స్వాగతం పలికారు.



తదుపరి గ్రామస్థులు మాకు మౌలికసదుపాయాలు లేక దోమల సావాసం చేయలేక అనారోగ్య సమస్యలతో ఎప్పుడు ఈ కష్టాలు పోతాయి. అని ఎదురు చూస్తున్నాము అని, గుండ్ల కమ్మ ఒడ్డున ఉన్నా తాగునీటి సమస్య ఎక్కవగా ఉంది. చెరువులు బీటలు వారి పశువుల తాగునీటికి కూడా అప్పుడే ఎదురుచుడాల్సిన పరిస్థితులు ఉన్నాయని బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయ్ కుమార్ ముందు సమస్యలు వివరించారు. విజయ్ కుమార్ వెంటనే స్పందించి తెలుగుదేశం ప్రభుత్వం రావాల్సిన అవసరం తప్పనిసరి అని, సూపర్ సిక్స్ పథకాలు ద్వారా ఎంత మేలు జరుగుతుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, అడక స్వాములు, గ్రామపార్టీ అధ్యక్షులు కుంచాల రామాంజి, మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్నా బాలసుబ్రమణ్యం, యూనిట్ ఇంచార్జి మల్లిపెద్ది బాలకృష్ణ, మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు, దొడ్డవరం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డెంపూడి శ్రీనివాసరావు, చలిచమ రామాంజనేయులు, మల్లి పెద్దిరాజారావు, కొండపల్లి పవన్, ఈమని భగవాన్, పాలెపు రవీంద్ర, గురిన్దపల్లి రమణయ్య, ఇంజపల్లి నాగార్జున, ఇంజపల్లి సునీల్, మద్దులూరి వెంకటరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్‌కు నివాళ్లు అర్పించిన ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్ : కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు, ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నివాళు లర్పించారు అనంతరం పట్టణంలోని చర్చి సెంటర్ వద్ద, జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు



శ్రీనివాసరావు, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, నియోజకవర్గ క్రిస్టియన్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, కావలి ఏసుదాసు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, ఉచ్చులూరి సుబ్బారావు, అక్కిలగుంట ఆశీర్వాదం, అక్కిలగుంట వరయ్య, బద్దిపూడి శికామణి, లింగాబత్తిన మాల్యాద్రి, దాసరి ప్రమోద్, కంసాని మయూరి, వడ్డెళ్ళ రవిచంద్ర, సవిడిబోయిన వెంకటకృష్ణ, షేక్ సలాం, గోగినేని శివరామయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరిన వైకాపా వర్గాలు

**- ఉలవపాడు, వివి పాలెం మండలం నుంచి చేరికలు**

కందుకూరు మేజర్ న్యూస్ : కందుకూరు నియోజకవర్గం లో టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు బలం రోజురోజుకు పెరుగుతుంది. శుక్రవారం ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని కొత్త పల్లెపాలెం



గ్రామానికి చెందిన పల్లె కారులు కుటుంబాలు గొల్లపోతు సురేష్ ఆధ్వర్యంలో వైసీపీ పార్టీని వీడి కందుకూరు నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నాగేశ్వరరావు పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**వలేటివారిపాలెం నుంచి........**

వలేటివారిపాలెం మండలం చెర్లోపాలెం ఎస్సీ కాలనీకి 10 కుటుంబాల



వారు నత్తా సింగయ్య, నత్తా రామారావు, కసుకుర్తి లక్ష్మీనారాయణ, లింగాబత్తిన మాల్యాద్రి, దాసరి సింగయ్య, పులి మోషే లు వైసిపి పార్టీకి రాజీనామా చేసి కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాగేశ్వరావు మాట్లాడుతూ గత 5 సంవత్సరంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ లను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని అభివృద్ధి పథకాలను అందించడం విఫలమైందని విమర్శించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విజయానికి శక్తివంతం లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

# చంద్రబాబు నాయకత్వంతో స్వర్ణయుగపాలన

**- టీడీపీ సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో నాయకులు**





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైసీపీ రాక్షసపాలనకు చరమగీతం పాడాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ ఉమ్మడి ప్రభుత్వ స్వర్ణయుగపాలనకు అధికారం చేపట్టడానికి ప్రజలు సహకరించి టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని మండల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు అన్నారు. టీడీపీ అధిష్ఠానం పిలువుమేరకు కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో ప్రజాసంక్షేమానికి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కోవిలంపాడు పంచాయతీలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కోవిలంపాడు మిట్టపాలెం శీలంవారిపల్లె గ్రామాలలో టిడిపి జనసేన బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు చదువుకునే పిల్లల ప్రతివిద్యార్థికి తల్లులకు తల్లికివందనం కింద 15వేలు, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఆర్థికసాయం కింద సంవత్సరానికి 20వేలు,ప్రతిమహిళకు నెలకు 15వందలు, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం,నిరుద్యోగ యువతకు నెలకు 3వేలు నిరుద్యోగభృతి లేదా ఉద్యోగవకాశాలు ఇవ్వనున్నట్లు అదేవిధంగా వివిధ వర్గాల ప్రజల ఆర్థిక సంక్షేమాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు స్వర్ణయుగపాలనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి టీడీపీ యంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డిని ఆశీర్వదించి భారీమెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో అవినీతి దోపిడీ ఆరాచక మాఫియాల వైసీపీ ప్రభుత్వానికి స్వస్తిపలికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు వివరించి సూపర్ సిక్స్ కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్లవెంకటసత్యం, మాజీ ఎంపిపి టి.పి.అల్లూరయ్య, షేక్ అబ్దుల్లా, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), అమడసాని బాలకేశవరెడ్డి, షేక్ నాయబ్ రసూల్, తోట చిన్నా, యడవల్లి నారాయణరెడ్డి, జనసేన నాయకులు వి.సుబ్బారాయుడు, ఊసా శ్రీను, మండలానికి చెందిన పలువురు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు







కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు పట్టణంలోని పెద్ద మసీదులో ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. అంతకుముందు ముస్లిం సోదరులతో కలిసి దువా చేశారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. అనంతరం ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరిస్తూ స్వయంగా వడ్డించారు. కందుకూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు షేక్ సలాం, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, ముస్లిం నాయకులు ఖలీల్, ఫిరోజ్, నజీర్, మున్నా, రూబి, ఫాజిల్, వలీ భాష, సుల్తాన్, కాలేషా, షాకీర్, గౌస్ బాషా, సుభాని, అబ్దుల్ రెహామాన్, భాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌస్ బాషా పుట్టినరోజు వేడుకలు

**కందుల సమక్షంలో కేక్ కట్ చేసిన గౌస్ బాషా**



పొదిలి మేజర్ న్యూస్ :టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా పుట్టినరోజు వేడుకలు శుక్రవారం పడమటిపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి



సమక్షంలో గౌస్ బాషా జన్మదిన కట్ చేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కందుల ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మండల కన్వీనర్ మిగడ ఓబుల్ రెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా కుద్దూస్, మాజీ ఎంపీటీసీలు డాక్టర్ ఇమామ్ సాహెబ్, గాలి ముట్టి నరసింహారావు, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, మైనార్టీ నాయకులు ఖల్నాయక్, వీరిశెట్టి సురేష్ , షేక్ మొహమ్మద్, ముల్ల బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహా మనిషి బాబు జగజ్జీవన్‌రామ్

**–ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య**



చీరాల, మేజర్ న్యూస్: భారత ఉప ప్రధానికి దేశ ప్రజలకు విశేష సేవలందించిన మహా మనిషి డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ అని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య గుర్తు చేశారు. జగజ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక కామధేను కాంప్లెక్సు ఎదురుగా ఉన్న బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎంఎం కొండయయ నాయకులతో కలిసి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ దళిత బహుజనుల సంక్షేమ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగజ్జీవన్‌రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీపద్మావతిని కల్సిన ఎంఎం కొండయ్య

చీరాల, మేజర్ న్యూస్: మాజి మంత్రి అయిన మహిళా మండలి ఛైర్మన్ జాగర్లమూడి లక్ష్మీపద్మావతిని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య కలుసు కున్నారు. స్థానిక మహిళా మండలిలోని లక్ష్మీపద్మావతి కార్యాలయంలో శుక్రవారం ఎంఎం కొండయ్య ఆమెను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య లక్ష్మీపద్మావతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆరోగ్యపరమైన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోల్, ఈవిఎంల మేనేజ్మెంట్‌పై అవగాహన పెంచుకోవాలి



**మాస్టర్ ట్రైనర్స్ ద్వారా పివోలకు, ఏపివోలకు ప్రత్యేక శిక్షణ**

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పోల్ మేనేజ్మెంట్, ఈ.వి.ఎం మేనేజ్మెంట్‌పై ప్రిసైడింగ్ ఆఫీసర్ లకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు స్పష్టమైన అవగాహన ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఈ దిశగా ఒంగోలు నియోజకవర్గంలోని పి.ఓ.లకు, ఏ.పి.ఓలకు శుక్రవారం స్థానిక కేంద్రీయ విద్యాల యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. మొత్తం 423 మందిని 10 గ్రూపు లుగా చేసి వేరు వేరు తరగతులలో మాస్టర్ ట్రైనర్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పి.ఓ.ల కు, ఏ.పి.ఓ.లకు రెండు విడతలలో ట్రైనింగ్ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించా మన్నారు. మొదటి విడతలో భాగంగా ఈ నెల 5, 7వ తేదీలలో శిక్షణకు ఏర్పాట్లు చేశామన్నారు. రెండో విడత ట్రైనింగ్ ఈ నెల 12 మరియు 13 తేదీలలో ఉంటుం దన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, ఈ.వి.ఎంను ఏవిధంగా అనుసంధానం చేయాలి, ఈ.వి.ఎం.లలో ఏదైనా సాంకేతిక సమస్య ఎదురైతే వాటిని మార్చడానికి అనుసరించాల్సిన విధానం, మాకోపోల్ నిర్వహణ, ఎన్నికలు ముగిశాక ఏఏ వివరాలు నమోదు చేసుకోవాలి, పి.ఓ. డైరీ, అనుబంధ పత్రాలను పూర్తి చేయడం తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్ బుక్‌లో కూడా ఈ వివరాలు ఉన్నాయ న్నారు. పి.ఓలు, ఏపి.ఓ.లు తమ హ్యాండ్ బుక్కు క్షుణ్ణంగా చదివి ఆయా అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టరు స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు రోజు పోలింగ్ కేంద్రానికి చేరినప్పుడే ఆ ప్రాంగణంతో పాటు కమ్యునికేషన్ వ్యవస్థ, మొబైల్ నెట్ వర్క్‌ను పరిశీలించుకోవాలని ఆదేశించారు. పోలింగ్ ముగిశాక ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్‌ను సంబంధిత రిసెప్షన్ కేంద్రానికి అప్పగించేంతవరకు సహాయకారులుగా ఓ.పి.ఓలు కూడా తమ తో ఉండేలా చూడాలని పి.ఓలు, ఏ.పి. ఓలు ఈ సందర్భంగా కలెక్టరును కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిం చారు. ఈ దిశగా ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. ఓ.పి.ఓ.లకు కూడా మండల స్థాయిలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. గత ఎన్నికలలో మాదిరిగా ఈ.వి.ఎంలు అన్నీ ఒంగోలుకు కాకుండా ఎన్నికలు ముగిసిన గంటలోపే చేరేలా యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి నియోజక వర్గాలకు మధ్యంతర రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఈ విధంగా పోలింగ్ సిబ్బందిపై భారం పడకుండా చూస్తున్నామని, ఎన్నికల నిర్వ హణకు అవసరమైన పూర్తిస్థాయి అవగా హన కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని ఆయన అన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎన్నికలు పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం సన్నద్ధ మైనదని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి.వి సుబ్బారెడ్డి, పోస్టల్ బ్యాలెట్ల నోడల్ ఆఫీసర్, మాస్టర్ ట్రైనర్ విశ్వేశ్వరరావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ జస్వంత రావు, ఒంగోలు తహశీల్దార్ సుజనకుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో దామచర్ల, మాగుంట, గొట్టిపాటి, షేక్ రియాజ్





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 3వ డివిజన్‌లోని ప్రకాశం కాలనీ నందు టిడిపి నాయకులు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం విందులో పాల్గొన్నారు. మీకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫఠాన్ మొహమ్మద్ ఖాన్,కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, షేక్ అల్లా భక్షు,షేక్ మస్తాన్,మత పెద్దలు పాల్గొన్నారు.

## శుభ కార్యాలయాల్లో దామచర్ల, మాగుంట, గొట్టిపాటి, రియాజ్





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని 4వ డివిజన్ ఇస్లాంపేట మక్కా మసీద్ నందు మైనారిటీ సోదరలతో ఆత్మీయ కలియక కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివా సులరెడ్డి, అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవి కుమార్,షేక్ రియాజ్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం 33వ డివిజన్ నందు టీడీపీ నాయకులు టీవీ శ్రీరాంమూర్తి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం టిటిడి ఫంక్షన్ హల్ నందు రావిపాటి రమణయ్య కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. నూతన దంపతులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# చంద్రన్న పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి

**సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు**

**సైకిల్ గుర్తుకు ఓటేయ్యండి**

**ఒంగోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం**

**27వ డివిజన్‌లో పర్యటించిన ఒంగోలు అసెంబ్లి దామచర్ల, రియాజ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 27వ డివిజన్‌లో జనం కోసం జనార్ధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు పర్యటించారు. స్థానిక ప్రజలు, మహిళలతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. త్వరలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి టిడిపి గెలుపుకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, పార్టీ నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, పి. వెంకటేశ్వరెడ్డి,బండారు మాధన్, జూటూరి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు బోయపాటి తూము రాజష్, పప్పు శ్రీను, తూము సుబ్బారావు, బొల్లినేని వాసు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న సంక్షేమ పథకాలు చూసి ఆదరించండి :వైసీపి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి





కనిగిరి,మేజర్‌న్యూస్: రాష్ట్ర పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చూసి సార్వత్రిక ఎన్నికల్లో వైసీపి ని ఆదరించాలని వైసీపి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు .కనిగిరి పట్టణంలో వైసీపి ఆత్మీయ సమావేశం ,ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు .ఈ సంధర్భంగా మాట్లాడుతూ వైఎస్ రాజారెడ్డి ,వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు తరాల నుండి 36 ఏళ్ళు వారితో పయనించి వారి మాటే శిరోధార్యంగా పని చేయడం వల్లే ఈ స్థాయికి ఎదిగినట్లు తెలిపారు. జగనన్నతో ఉన్న సాన్నిహిత్యంతో కనిగిరి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. నమ్ముకున్న కార్యకర్తల కోసం చేయి పట్టుకొని యెంత దూరమైన నడవాలని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వద్ద నేర్చుకున్నా నని తెలిపారు. తనకు వ్యాపారాలు ,చెడు వ్యస నాలు లేవని మిలో ఒకడిగా ఉంటూ కార్యకర్త లాగా కలిసి పని చేస్తానని చెప్పారు .కార్యకర్తలే పార్టీకి బలమని ప్రజలను కుటుంబాన్ని వేరులా చూసే వారు నాయకుడు కాదన్నారు. కదిరి బాబురావు కు ఎమ్మెల్సీ అవకాశం ఇస్తానని సీఎం జగనన్న హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ బీసి సామజిక వర్గం నుండి తనకు టిక్కెట్టు కేటాయించారని తనను ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. సామాన్య కార్యకర్త లాగా సేవ చేస్తానని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మాట్లాడుతూ చంద్రబాబు మోసగాడని నమ్మవద్దని తెలిపారు .ఎంపీ అభ్యర్థి దొల్లుడు పుచ్చకాయ లాగా పార్టీలు మారుతారని ఎంపీగా కనిగిరి లో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు .కేసులు కోసం బీజేపీలో చేరాలని చూశాడని అక్కడ ఎంట్రీ లేక టిడిపిలో చేరాడని చెప్పారు. ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి కృషి చేయాలనీ, పీసీపల్లి మండ లాన్ని వెలిగొండ ప్రాజెక్టు లో చేర్చాలని ,కనిగిరి ప్రనటంలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి ని కోరారు .ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజె సుధాకర్ బాబు ,రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ,పిడిసిసి బ్యాంకు చైర్మన్ ప్రసాద్ రెడ్డి ,ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, ఎంపీపీ డి ప్రకాశం, జడ్పిటిసి ఎమ్ కస్తూరిరెడ్డి ,వైస్ చైర్మన్ పులి శాంతి, మూలే మాలకొండారెడ్డి ,తమ్మనేని సుజాత తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాకు నూతన ఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన గరుడ్ సుమిత్ సునీల్ బాధ్యతల స్వీకరణ అనంతరం శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్‌ని కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీకి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు, పోలీస్ శాఖ, పరి పాలక అధికార యంత్రాంగం మధ్య సమన్వయము, జిల్లా కు సంబంధించి పలు అంశా లపై చర్చించారు. జిల్లాలో శాంతియుతంగా ఎన్నికలు జరి గేలా సమిష్టి కృషి అవసరమని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సజావుగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# గిద్దలూరు వైసీపీకి కోలుకోలేని దెబ్బ

## - వైసీపీకి గుడ్ బై చెప్పిన కాపు సంఘం ముఖ్య నేతలు
## - మాగుంట, ముత్తుముల సమక్షంలో టీడీపీలో భారీగా చేరిన కాపు నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. నియోజకవర్గ కాపు సంఘం ముఖ్య నాయకులంతా మూకుమ్మడిగా అధికార వైసీపీకి గుడ్ బై చెబుతూ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గిద్దలూరు పట్టణంలోని ఒంగోలు రోడ్డులో గంగాభవాని కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి కుమారుడు రాఘవరెడ్డి సమక్షంలో నియోజకవర్గ కాపు సంఘం కీలక నేత, కాపు సంఘం మాజీ అధ్యక్షులు యల్లా శ్రీనివాసులు, మరియు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కాపు సంఘం ముఖ్య నాయకులు, 400 కాపు కుటుంబాలతో సహా అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసిపిని వీడిన వారందరికీ టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికలతో గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీ జనసేన బీజేపీల కూటమి బలం మరింత పెరిగిందని రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు అసెంబ్లీ, ఒంగోలు పార్లమెంట్ స్థానాల్లో అత్యధిక మెజార్టీ తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన కాపు నాయకులు రాస బాలుడు, సూరె కొండయ్య, కొండయ్య, గోనుగుండ్ల బాల నరసయ్య, యల్లా శివ ప్రసాద్, యల్లా కోటయ్య, యల్లా క్రిష్ణ, యల్లా సుబ్బారాయుడు, యల్లా శివరంగస్వామి, యగటిల రంగస్వామి, యగటిల రంగ నాయకులు, నెమలి గుండం, ముద్దర్ల వెంకటేశ్వర్లు, తంబూరి నాగయ్య, పోరుమామిళ్ల వెంకట సుబ్బయ్య, జొన్నలగడ్డ వెంకట రమణ, షేక్ రఫీ, షేక్ నూరుల్ల, వంగిటి నవీన్, మాలపాటి సత్యం, రమణ, తిరుపతయ్య, మల్లి, ఖాదర్ వలి, బెట్టి శ్రీను, అనురాజుల చంటి, లింగయ్య, పార్శ రంగస్వామి, పార్శ రామ లింగస్వామి, మోడీగిరి యర్రన్న, తదితరులు పాల్గొన్నారు.

# చీమకుర్తిలో బాబు జగ్జీవన్‌రామ్ కు జాయింట్ కలెక్టరు ఘననివాళులు

## – సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీ దిగిన జాయింట్ కలెక్టరు గోపాలకృష్ణ






చీమకుర్తి, మేజర్‌న్యూస్ః స్వతంత్ర సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి జాయింట్ కలెక్టరు ఆర్.గోపాల క్రిష్ణ పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో మే 13వ తేదిన జరిగే పోలింగ్ సందర్భంగా ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించడంలో భాగంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌లో జాయింట్ కలెక్టరు గోపాల క్రిష్ణ సెల్ఫీ దిగారు. జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో మే 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 18 సంవత్సరాల నుండి 21 సంవత్సరం వయస్సు గల యువతీ యువకులు తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో యువతీ యువకులు ఓటు హక్కు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. యువతీ యువకులు సెల్ఫీ పాయింట్లు వద్ద సెల్ఫీ తీసుకోవాలన్నారు.

# వైసీపీ నుండి టిడిపిలోకి 20 కుటుంబాల చేరిక



కొనకనమిట్ల మేజర్ న్యూస్: మండలంలోని మర్రిపాలెం,గుర్రాలమడుగు బీసీ కాలనీలో ఇంటింటికి కందుల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమీక్షంలో వైసిపి నుండి 20 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పిన్నబోయిన బాలయ్య,మువ్వ బాలు, పిచ్చయ్య, వెంకట సుబ్బయ్య, పెద్ద కాశయ్య, రాధ, పార్వతమ్మ, తిరుపతయ్య,బోనం కేశవులు, గోపి, తాతన బోయిన బాలకృష్ణ, కర్ణ చిన కొండయ్య వీరితోపాటు మరికొందరు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మోరబోయిన బాబురావు, మాజీ మండల కన్వీనర్ చప్పిడి రామలింగయ్య, తాటి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి , గొట్లగట్టు సర్పంచ్ పెరిక సుఖదేవ్ నాయకులు గంట రమణారెడ్డి,భీమా ఆంజనేయులు రెడ్డి, కె గురవయ్య, ఎంమ్ కాటంరజు తదితరులు పాల్గన్నారు.

# తండ్రి కందుల గెలుపు కోసం తనయుడు ప్రచారం విగ్నేష్ రెడ్డి



పొదిలి రూరల్ మేజర్ న్యూస్ : మండలంలోని అన్నవరం గ్రామపంచాయతీలో ఇంటింటికి కందుల కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కందుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేష్ రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఒంగోలు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డి మార్కాపురం అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆవులురి ఎలమంద, సర్పంచ్ పులి వెంకట శ్రీలత , జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల నాయకులు కట్ట బ్రహ్మ రెడ్డి,మాజీ సర్పంచ్ పులి వెంకటేశ్వర్ రెడ్డి, వై చెన్నకేశవులు, బాబురావు, కాకునూరి బ్రహ్మారెడ్డి, వై రమణయ్య, సిహెచ్ కొండయ్య, చిట్టిబాబు, చిన్న చెన్నారెడ్డి, మండల టిడిపి నాయకులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో బాబు జగ్ జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రంహయ్య మాదిగ నాయకత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా యమర్పియస్ నాయకులు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్ మాదిగ, సుధా మాదిగ, కన్న మాదిగ, యోబు మాదిగ, దానియేలు మాదిగ, సాగర్ మాదిగ, సుబ్బయ్య మాదిగ, చిన్న మాదిగ, మోజస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాగుంట శ్రీనివాసులు రెడ్డి



కొండపి, మేజర్ న్యూస్: కొండపి నియోజకవర్గం సింగరాయకొండలో ముస్లిం మైనారిటీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న



ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి , కొండపి శాసనసభ అభ్యర్థి ( డోల బాల వీరాంజనేయ స్వామి , ప్రకాశంజిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ ,ట. డి. పి యువ నాయకులు దామచర్ల సత్య , బెల్లం సత్యం , షేక్ నసీర్, మండల కన్వీనర్ వేల్పూరి సింగయ్య గారు మరియు ముస్లిం సోదరులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు ...

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బసవన్న పాలెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, దళిత నాయకుడు రెబ్బవరపు ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోదులు ధళితుల ఆశాజ్యోతి భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని అనేక శాఖలలో నలభై సంవత్సరాలు మంత్రి పదవులు చేపట్టి ధళితుల అభ్యున్నతికి కృషి చేసిన దళిత బిడ్డ డా.బిఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు పరుచుటకు 18 సం.లు నిండిన ప్రతి దళితులకు ఓటు హక్కు ఉండాలి అన్న అంబెడ్కర్ నినాదాన్ని పార్లమెంట్‌లో వినిపించిన కృషివలుడు అయినటువంటి బాబు జగ్జీవన్ రామ్ 116 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల తెలుగు దేశం పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, మండవ జయంత్ బాబు, రైతు నాయకులు, అబ్బూరి శేషగిరి, మండల సీనియర్ నాయకుడు, మండవ గోవిందు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ఆర్ల రామాంజనేయులు, మండల యస్సీసెల్ అధ్యక్షుడు రెబ్బవరపు ప్రభాకర్, వార్డు మెంబర్లు దెబ్బవరపు సాయి తేజ, పొదిలి సుధాకర్, హరికృష్ణ, నాగేశ్వరరావు, శివకృష్ణ, ఏసు, అనీల్, వేణు, శ్రీకాంత్, నవీన్, కిరణ్, బాలచందు, జక్రయ్య, దేవకుమార్, ఆదిశేషు, క్రాంతి, వామనగుంట విజయకుమార్, కాలనీలోని యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# "బాబు జగ్జీవన్‌రామ్, అంబేద్కర్‌కు" కు ఘన నివాళులు..

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః స్వాతంత్ర్యం కోసం, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం పోరాడిన యోధుడు, సమర్ధవంతమైన పరిపాలనాదక్షత కలిగి సుదీర్ఘకాలం కేంద్ర మంత్రిగా, పార్లమెంటేరియన్‌గా చరిత్రలో చెరగని



ముద్ర వేసిన ప్రజా నాయకుడు "బాబుజీ" గా పిలువబడే బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని స్మరించుకుంటూ స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద జగ్జీవన్‌రామ్ మరియు డాక్టరు.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.

ఈ కార్యక్రమామంలో జాతీయ నాయకుడు బొంత దాసు మాదిగ, యాకోబు మాష్టర్,చీమకుర్తి మండల అధ్యక్షుడు జడ విజయ కుమార్, బుట్టి సాల్మన్, చిట్టిబాబు, జక్రయ్య, వంశీ, కర్ణా ప్రసాదు, వెంకటేశ్వర్లు, ఎంఆర్‌పియస్, యంయస్‌పి మరియు యంఇఎఫ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆమంచిచే జగజ్జీవన్‌రామ్ జయంతి



చీరాల, మేజర్ న్యూస్: మాజీ శాసన సభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ముక్కోణం పార్కు వద్ద ఉన్న జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి ఆమంచి కృష్ణమోహన్ శుక్రవారం పూల మాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఒక సామన్య రైతు కుటుంబంలో జన్మించి, అంటరాని తన నిర్మూలన కోసం అహర్నిశలు శ్రమించిన స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగజ్జీవన్‌రామ్ అని గుర్తు చేవారు. ఈ కార్యక్రమంలో ఉసురుపాటి లక్ష్మీనరసయ్య, పమిడిపాళ్ళ యోహాను, జగదీష్, పాపిశెట్టి సురేష్, శీలం శ్యామ్, పేతురు బాబు తదితరులున్నారు.

# కరణం వెంకటేష్‌కు న్యాయవాదుల మద్దతు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబుకు బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యులు తమ మద్దతును తెలిపారు. స్థానిక కార్యాలయంలో కరణం వెంకటేష్‌బాబును శుక్రవారం బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యులు కరణం వెంకటేష్‌బాబుకు పుష్ప గుచ్ఛం అందజేసి, తమ మద్దతును ప్రకటించి, వైసీపీ విజయంలో భాగస్వాములమైతామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ రమేష్; కె ఉదయభాస్కర్, రాజు శ్రీనివాసరెడ్డి, రాజా సాల్మన్, మిక్కిలి పుల్లయ్య, చల్లా సురేష్, జీకె ఈశ్వరరెడ్డి, కొండయ్య, అనిల్, చైతన్య, మని నాగసైనా, కె వాసు తదితర బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాయపాటి జగదీష్‌కి బీసీ ఉద్యోగులు మద్ధతు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బక్కమంతుల వినయ్ కలిసి విద్యార్థి యువజన సంఘాల ఉద్యమ నేత ఒంగోలు ఎంపీ అభ్యర్థి రాయపాటి జగదీష్ బక్కమత్తుల వినయ్ విద్యార్థి యువత ద్వారానే మార్పు సాధ్యమని సామాన్యులు పార్లమెంటులో ప్రశ్నించే సమయం ఆసన్నమైందన్నారు. ఉద్యోగస్తులకు మద్దతుగా ఓపిఎస్ అమలు చేయాలని, ఉద్యమానికి మద్దతు ఇచ్చి సిపిఎస్ రద్దు చేయాలని ఉద్యమంలో రాయపాటి జగదీష్ పాల్గొన్నారు. బీసీ ఉద్యోగస్తులందరూ సంపూర్ణ మద్దతు ఉంటారని ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు తన సమస్యలుగా భావించి సమైకాంధ్ర ప్రత్యేక హోదా ఉద్యమ నేత జగదీష్ అందరూ అండగా ఉండాలని కోరారు. వినయ్‌కి అందుకే జగదీష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## చంద్రబాబు పాలనలో మహిళలకు పెద్దపీట



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళా సాధికారతకు పెద్దపీట వేసింది చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన వేమూరులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డ్వాక్రా గ్రూపులు తొలిగా ఏర్పాటు చేసింది చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళా శక్తి పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడంతో పాటు,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళలకు నెలకు 1500 రూపాయల అందించడం జరుగుతుంది అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయిందని ఎద్దేవా చేశారు,రాష్ట్ర అభివృద్ధికి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా నక్కా ఆనంద్ బాబును,ఎంపీ అభ్యర్థిగా విద్యావంతుడైన తేన్నేటి కృష్ణప్రసాదు ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.జనసేన పార్టీ సమన్వయకర్త ఉసా రాజేష్,విష్ణు మొలకల శ్రీనివాసరావు,అమ్మిశెట్టి కిషోర్,గొట్టిపాటి నరహరి ప్రసాద్,ఎలిచెర్ల ఇస్సాకు,కోగంటి శ్రీనివాసరావు,ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రేషన్ షాపులు సీల్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని రెండు, మూడు రేషన్ షాపులను శుక్రవారం జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీచేసి నిల్వఉన్న సరుకులకు సంభందించి రికార్డుల ప్రకారం వ్యత్యాసం ఉండటంతో అధికారులు సీల్ చేసి ఇద్దరు డీలర్లపై 6ఏ కేసునమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. పూర్తి వివరాలకు బుధవారం రాత్రి సిఎస్ పురం వి.ఆర్.నగర్ ప్రాంతానికి చెందిన దుకాణంకు సంభందించి 77బస్తాల రేషన్ బియ్యం అక్రమంగా తరలించడానికి ప్రయత్నించగా స్థానిక యస్ఐ సిబ్బందితో వెళ్లి అక్రమంగా తరలిస్తున్న బియ్యంబస్తాలు వ్యాన్ డ్రైవరును అదుపులో తీసుకుని రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో గురువారం కనిగిరి ఆర్డీవో, రెవెన్యూ అధికారులు పరిశీలించి రేషన్ షాపు నిర్వాహకునిపై కేసునమోదు చేయగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాలోని పలువురు ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు రెండు, మూడు రేషన్ షాపుల రికార్డులు సరుకుల వివరాలు పంపిణీ నిల్వఉన్న సరుకులు పరిశీలించి రెండవ రేషన్ షాపులో రికార్డుల ప్రకారం సరుకు తక్కువగా ఉండటం మూడవ షాపులో సరుకు ఎక్కువగా ఉండటం గుర్తించి డీలర్లు యం.ధనమ్మ, ఐ.వెంకటాద్రిలపై 6ఏ కేసునమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. రేషన్ షాపుల తనిఖీల్లో పామూరు, ఒంగోలు, పొదిలి, దొనకొండ, టంగుటూరు ఎన్ఫోర్స్ మెంటు డిటిలు బి.మధుసూధనరావు, ఆర్.వి. యస్ కృష్ణమోహన్, కె.డేవిడ్ రాజు, యం.రామ నారాయణరెడ్డి, సిహెచ్ కృష్ణమోహన్ స్థానిక రెవెన్యూ



సిబ్బంది పాల్గొన్నారు ఇదిలా ఉండగా అక్రమార్కులను కాపాడటానికి పామూరు ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహశీల్దార్ సకల ప్రయత్నాలు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా రేషన్ సరుకుల అక్రమరవాణాలో మీడియాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అందుబాటులో లేకపోవడం గమనార్హం.

## జనసేన నేతలతో స్వాములు ఆత్మీయ సమావేశం

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని హోటల్ మధుప్రియలో శుక్రవారం కంభంలోని జనసేన కార్యకర్తలతో, నాయకులతో ఆత్మీయ సమవేశవేశనికి ముఖ్య అతిథిగా విచ్చేసి అమంచి సాములు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రతి నాయకులతో, కార్యకర్తలతో సలహాలు, సూచనలు పరస్పరం మాట్లాడుకోవడం జరిగింది. పార్టీనీ ఉద్దేశించి మాట్లాడుకోవడం జరిగింది గిద్దలూరు నియోజకవర్గంలో కపుల ఓట్లు అత్యధికంగా ఉండడంతో గతంలో ప్రజారాజ్యం పార్టీ తరపున ప్రకాశం జిల్లాలో అన్న రాంబాబు అత్యధిక మెజారిటీతో గెలుపొందడం జరిగింది. ప్రజారాజ్యంలోనే కాకుండా ఆ తరువాత జరిగిన రాజకీయ ఒడిదుడుకులు జరిగిన తరువాత కంగ్రెస్ పార్టీలో ప్రజర్యజం పార్టీ ప్రభుత్వంలో విలీనం కావడంతో ఈ నియోజకవర్గంలో అసహనానికి గురి అయ్యారు. ఆ తరువాత వారికి సరైన నాయకుడు లేకపోవడంతో ఈ నియోజకవర్గంలో కాపులు అందరూ మీరే మా నాయకుడు మాకు మీరే మా ఆశ జ్యోతి అని నన్ను సంప్రదించడం జరిగింది. ఇక్కడ వున్న



వారి ప్రేమ అభిమానాలు చూసినా తరువాత నా రాజకీయ భవిష్యత్ ఇక్కడే అని నేను నా అంతాత్మతో నిర్ణయించడం జరిగింది ఇప్పటి నుండి నా రాజకీయ భవిష్యత్ ఇక్కడేనని నిర్ణయించుకోవడం జరిగింది. ఇప్పటినుండి నాకు ఈ నియోజకవర్గంలో టిక్కెట్టు ఇచ్చిన ఇవ్వకున్న నేను అయితే కచ్చితంగా జనసేనా పార్టీ తరపున రెబల్ అభ్యర్థిగా ఖచ్చితంగా పోటీలో వుంటా అని కంఠాపదముగా జనసేనా కార్యకర్తలు మరియ నాయకులు అలాగే విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి వాలంటీర్‌లకు వ్యతిరేకం కాదు గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి వాలంటీర్ లకు వ్యతిరేకం కాదని, వారు చేస్తున్న రాజకీయాలకు వ్యతిరేకం అని దర్శి నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలోని కూటమి ఉమ్మడి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో గొట్టిపాటి లక్ష్మి పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ నిన్న జరిగిన ఎన్నికల ప్రచార ప్రారంభోత్సవ కార్యక్రమమునకు విచ్చేసి జయప్రదం చేసిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా ఎన్.డి.ఎ కూటమి వాలంటీర్లకు వ్యతిరేకం కాదని, వారు చేస్తున్న రాజకీయాలకు వ్యతిరేకమని, ఎలక్షన్ కమీషన్ ఆదేశాల ప్రకారం పెన్షన్లను సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేయాలని పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్.టి.ఆర్ అవ్వ, తాతలు, వికలాంగుల, వితంతు వు లను ను ఆదుకోవాలి అని పెన్షన్ ప్రవేశ పెట్టారని అన్నారు. ప్రజా నాయకులు చంద్రబాబు దానిని 200రూపాయలు చేశారని అదే పెన్షన్ మరల 2000 రూపాయలు కు పెంచటం జరిగిందని అన్నారు. సంవత్సరానికి 250రూపాయలు చొప్పున పెంచి ఐదు ఏళ్ళ కాలంలో వెయ్యి రూపాయలు పెంచరే తప్ప వైకాపాకు ప్రేమ లేదని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి పెన్షన్ డబ్బు



13వేల కోట్లు రూపాయలు తమ పార్టీకి చెందిన కాంట్రాక్టర్ లకుపంచి పెట్టారని అన్నారు. సచివాలయం సిబ్బంది రాష్ట్రంలో లక్ష ఐరవై వేల మంది ఉన్నారని వారి చేత పెన్షన్‌లు పంపిణీ చేయించువచ్చు కాని పంపిణీ చేయకుండా ప్రజలు ను ఇబ్బంది పెడుతూ ఎన్.డి.ఎ కూటమిపై బురద చాల్లేందుకు ప్రయత్నం చేస్తున్నారని జగన్ మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. ఎన్.డి.ఎ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 4వేలు రూపాయలు పెన్షన్ ఇంటి వద్దనే అందచేయటం జరుగుతుంది అని గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నారాపుశెట్టి పాపారావు, జనసేన ఇంచార్జి బొటుకు రమేష్, బీజేపీ ఇంచార్జి మాడపాకుల శ్రీను, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## పోలీస్ వారి ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రజల స్వచ్ఛందంగా ఓటు వినియోగించు కోవడానికి సూచనగా శుక్రవారం మండల పరిధిలోని ఈపూర్ లంక, రావికంపాడు, కొల్లూరు ఎస్సీ కాలనీ గ్రామాల్లో బిఎస్ ఎఫ్, పోలీసు వారు ఫ్లాగ్ మార్చి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో కొల్లూరు ఎస్సై రవీందర్ రెడ్డి, కొల్లూరు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొల్లూరులోని లాక్ సెంటర్లో ఎస్ఐ రవీందర్ రెడ్డి వాహనాలు ఆపి తనిఖీ నిర్వహించారు.

## నేడు గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గములో తెలు గుదేశం, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్ట ర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించను న్నారు. ఉదయం 7 గంటలకు దర్శి మునిసిపాలి టిలోని 18వ వార్డు ఉదయం 9 గంటలకు దర్శి మునిసి పాలిటి లోని 17వ వార్డు 11 గంటలకు మునిసి పాలిటిలోని 16వ వార్డులో, సాయంత్రం 4గంటలకు ముండ్లమూరు మం డలం తూర్పు కంభంపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం లో పాల్గొంటారు. 6 గంటలకు ముండ్లమూరు మండలం నూజెల్లపల్లి గ్రామంలో 8గంటలకు నూజెల్లపల్లి పం చాయితీ సుంకరవారిపాలెం గ్రామం లో ఎన్నికల ప్ర చారంలో పాల్గొంటారు. టిడిపి, జనసేన, బి.జె.పి నాయ కులు, కార్యకర్తలు పాల్గొనాలని గొట్టిపాటి లక్ష్మి కోరారు.

# ఎన్నికలలో ఓడిపోయి పారిపోయి మరల వచ్చి ఓట్లు అడగడం విడ్డూరం

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గంలో 2009 సంవత్సరంలో తాను ప్రస్తుత వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గణేష్ ఓటమి చెంది నేను ప్రజలకు అందుబాటులో ఉంటే గణేష్ పారిపోయాడని స్థానిక శాసనసభ్యులు కూటమి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ శుక్రవారం పేటెరు గ్రామంలో సంచలన ఆరోపణ చేశారు. అదే సమయంలో వరదలు వస్తే నియోజకవర్గంలో ప్రతి కుటుంబాన్ని సందర్శించామని వారికి కావలసిన వసతులను ఏర్పాటు చేయడమే కాకుండా వారికి నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేశానని ఆ సమయంలో గణేష్ పారిపోయి చెరుకుపల్లిలో దాక్కున్నారని ఆరోపించారు. అంతేకాకుండా కరోనా సమయంలో తమతో పాటు తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలను ఆదుకుంటూ వారి కనీస అవసరాలు తీర్చుతూ సేవ చేస్తే డాక్టర్ మాత్రం హాస్పటల్ మూసివేసి ఎటు వెళ్లిపోయారో తెలియదు అన్నారు. అదేవిధంగా ఇటీవల కాలంలో గౌడ ముద్దుబిడ్డ అమర్నాథ్ ను హత్య చేస్తే తమ ఆస్పత్రికి తీసుకెళ్తే కనీసం వైద్యం కూడా చేయని డాక్టరు నేడు గ్రామాలలో తిరుగుతూ ఒక ఓటు అటు ఇటు వెయ్యాలని అడగడం సిగ్గు అనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇలాంటి వ్యక్తికి ఓటు వేస్తే అభివృద్ధి సంగతి పక్కన పెడితే ప్రజలకు అందుబాటులో ఉండడు అన్న సంగతిని ప్రతి కార్యకర్త గమనించాలని ఆ విధంగా ఆలోచించి అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్న తనకు ఓటు వేసి తన విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అనగాని కోరారు.

## అమెరికన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: జనవరి 31వ తేదీ జరిగినటువంటి సి.వి.రామన్ సైన్స్ ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో పదిమంది విద్యార్థులు ప్రకాశం జిల్లా స్థాయిలో మొదటి, రెండో ర్యాంకులను సాధించారు. ఏప్రిల్ నాలుగవ తేదీ సుచిర్ ఇండియా ఫౌండేషన్ హైదరాబాదు వారు శ్రీ సత్య సాయి నిగమగమము, శ్రీనగర్ కాలనీ పంజాగుట్టలో నిర్వహించిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సినీగేయ రచయిత చంద్రబోస్ చేతుల మీదుగా బహుమతులు తీసుకున్నారు. మండల పరిధిలోని బొద్దుకూరపాడు గ్రామంలో అమెరికన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.రవికుమార్‌కి గురు బ్రహ్మ అనే బిరుదుతో సన్మానించడం జరిగింది. ఇంతటి ఘనకీర్తి సాధించినటువంటి ప్రిన్సిపాల్ సర్ కి విద్యార్థినీ



విద్యార్థులకు అమెరికన్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ వెంకట రెడ్డి, ఎండి శిరీష, కరస్పాండెంట్ జి.ప్రసన్న శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శరత్ కుమార్, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ ప్రసన్న, ఉపాధ్యాయురాలు శిరీష పాల్గొన్నారు.

## జిల్లాలో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- మీడియాతో ఏఐసిసి ఎన్నికల పరిశీలకులు శంకర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో పార్లమెంట్, అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఏఐసిసి ఎన్నికల పరిశీలకులు శంకర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఒంగోలు వచ్చిన ఆయన డిసిసిలో కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి ఎలక్షన్ పరిశీలకులు శంకర్ హాజరైయ్యారు. రాబోయే 2024 ఎన్నికల్లో పోటీ ప్రకాశం జిల్లాలో పోటీ చేయడానికి ఆరు నియోజకవర్గాల అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించారు. ఈ ఆరుగురు రేపటి నుంచి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పర్యటించి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రకటించినటువంటి వైఎస్ షర్మిల రెడ్డి చెప్పిన విధంగా ఐదు గ్యారంటీలని ప్రతి ఇంటికి కూడా చేరవేయాలన్నారు. అలాగే రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కరిగే ప్రకటించినటువంటి ఐదు గ్యారంటీలు 25 సంక్షేమ పథకాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల్లో 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ అభ్యర్థులందరూ కూడా పాటుపడాలన్నారు. అలాగే గడిచిన 10 సంవత్సరాలలో చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన సృష్టించారు తప్ప రాష్ట్ర అభివృద్ధికి ప్రజలకి చేసినటువంటి మేలు ఏమి లేదని, రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి 12 లక్షల కోట్ల అప్పులు పాలు చేశారని తెలిపారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పది సంవత్సరాలు ప్రత్యేక హెూదా మీద మొదటి సంతకం చేస్తుందని అలాగే పోలవరాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిర్మిస్తుందని, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ని ప్రైవేటీకరణ ఆపి రాష్ట్ర ప్రభుత్వ ఆదరణలోనే దాన్ని కేంద్ర ప్రభుత్వంతో సహకారంతో నడుపుతామని అలాగే విభజన చట్టంలో పెట్టినటువంటి అన్ని హామీలను అమలు చేస్తామని తెలియజేశారు. రాబోయే 2024 ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్లూరు కొండారెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల రంగస్వామి, మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ సైదా, ఒంగోలు నియోజక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విఆర్ గౌస్, కాంగ్రెస్ పార్టీ కొండేపి నియోజకవర్గ అభ్యర్థి శ్రీపతి ప్రకాష్, తిరుపతి సతీష్ కనిగిరి నియోజ కవర్గం అభివృద్ధి కదిరి భవాని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఐసిసి కిసాన్ సెల్ నాయకులు సీతారామాంజనే యులు, జిల్లా లోని అన్ని సెల్స్ చైర్మన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

## పాత మల్లాయపాలెం గ్రామం వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని పాత మల్లాయ పాలెం గ్రామానికి చెందిన15 కుటుంబాలు వైసిపిని వీడి శుక్రవారం అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు.వైసీపీ నాయకులు పల్లెపోగు.గంగాధర్,పల్లెపోగు. వెంకటేశ్వర్లు, జంద్రాజూపల్లి.నాగమల్లి,జంద్రాజూపల్లి.యర్రబాబు,జంద్రాజూపల్లి.కోటేశ్వరరావుజంద్రాజూపల్లి,సూరిబాబు తమ అనుచరులతో గొట్టిపాటి రవికుమార్ సమ క్షంలో చేరగా ఆయన కండువాలు వేసి సాధరంగా ఆహ్వా నించారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడు తూ రాష్ట్రంలో వైసీపీ అరాచకాలతో విసిగిపోయిన నాయకు లు తమ పార్టీలోకి వస్తున్నారని,ఎన్నికల్లో సీఎం జగన ఇంటికెళ్లడం తధ్యమన్నారు.రాష్ట్రంలో టీడీపీ, జనసేన,బీజేపీ కూటమిదిదే అధికారమని ప్రజలే భరోసా ఇస్తున్నారన్నారు.

# కోనంకిలో వైసీపీకి భారీ షాక్

- ప్రకాశం జిల్లా డైయిరీ మాజీ చైర్మన్ కుటుంబ సభ్యులు టిడిపిలో చేరిక
- ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చంగలయ్య సోదరుడు కుమారుడు శ్రీనివాసరావు
- మరో 4 నలుగురు కీలక వైసిపిని వీడి తెలుగుదేశంలో చేరిక





మార్టూరు, మేజర్‌న్యూస్: కోనంకి వైఎస్ఆర్సిపికి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత ప్రకాశం జిల్లా పాల డైయిరీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి చెంగయ్య సోదరుడు మోహన్ రావు కుమారుడు శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పర్చూరు నియోజకవర్గంలో ఉప్పలపాటి చంగలయ్య వైఎస్ఆర్‌సీపీకి ముఖ్య నేతగా ఉన్నారు. చంగలయ్య కుటుంబం నుంచి ఆయన సోదరుడు మోహన్ రావు కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరడం భారీ షాక్ తగిలినట్టు అయింది. అలాగే ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సొంత గ్రామమైన కోనంకి లో ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న కుటుంబం తెలుగుదేశంలో చేరడం ఏలూరి రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. అలాగే గ్రామానికి చెందిన అత్యంత కీలక నేతలు వైఎస్ఆర్సిపిని వీడి ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైఎస్ఆర్సిపిని వీడి తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకోవడంతో ఆ గ్రామంలో వైకాపాకు తీవ్ర నష్టం వాటిలినట్లు భావిస్తున్నారు. పార్టీలో చేరిన వారిలో మందపాటి శ్రీధర్, కొర్రపాటి కిషోర్, కొర్రపాటి కృష్ణ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తోడు గ్రామంలో త్వరలో పెద్ద ఎత్తున వైకాపాన్ని తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు చర్చ జరుగుతుంది.

# కూటమి ప్రభుత్వమే రెండు లక్షల శాతం అధికారంలోకి వస్తుంది



రేపల్లె, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికలలో 2లక్షల శాతం కూటమి ప్రభుత్వం అధికాంంలోకి వస్తుందని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేస్తారని కూటమి అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని పేటేరు గ్రామంలో అనగాని మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. వాలంటీర్లకు గౌరవ భృతియే కాకుండా వారి అభివృద్ధికి తగిన రీతిగా తగిన రీతిగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రణాళికలను సిద్ధం చేస్తామని తెలిపారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా జగన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆరోపించారు తన ఆలోచన గణం ఆర్థికంగా స్థిరపడేందుకు వ్యక్తిగత ప్రాణాలకు సిద్ధం చేసుకుని రాష్ట్రాన్ని దోచుకున్నారని ఎన్నికలలో కూటమి అభ్యర్థులుగా గెలిచి వారు తినిన దానిని మొత్తాన్ని కక్కిస్తామని హెచ్చరించారు.

**అట్టహాసంగా అనగాని ఎన్నికల ప్రచారం**

2014 ఎన్నికల తర్వాత ఆంధ్ర రాష్ట్రం ఎలా ఉంది, 2019 ఎన్నికల తర్వాత రాష్ట్ర పరిస్థితి ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. ఓటు వేసే ముందు జాగ్రత్తగా పరిశీలించి వేయాలన్నారు. ఒకే ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన రాక్షసుడు రాష్ట్రాన్ని 30 సంవత్సరాలు అభివృద్ధిని వెనక్కి తీసుకువెళ్లాడని మండిపడ్డారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయి అన్నారు. రాక్షసుడుని గద్దె దించాలి కూటమిని గెలిపించాలంటూ అభ్యర్థించారు. విజనరీ కలిగిన గొప్ప నేత చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పునర్ వైభవాన్ని తీసుకువస్తామన్నారు. రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిని గెలిపించాలని కోరారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలన అందించారని గుర్తు చేశారు. అబద్ధపు పునాదులపై వైసీపీ పార్టీ ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో ముంచిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు. 2014లో తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ఈ ప్రాంతాన్ని ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తన గెలుపు, కూటమి గెలుపు ఖాయమని అన్నారు. రాష్ట్రంలోనే రేపల్లె నియోజకవర్గంన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో దొంగల పాలన, దోపిడి పాలన నడుస్తుందని అన్నారు. దోపిడీ పాలనను అంతమొందించి అవినీతిని సామ్రాజ్యాన్ని పునాదులతో సహా పెకిలించి వేసేందుకు రాష్ట్ర ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో శాసనసభ్యులుగా తనని బాపట్ల పార్లమెంటు అభ్యర్థి కృష్ణ ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఈరోజు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఈఎఫ్ ఆధ్వర్యం లో ఒంగోలులో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షాలు మాదిగ మాట్లాడు తూ డాక్టర్ బాబు జగజీవన్ రావు భారత దేశాన్ని అన్ని రంగాలలో ముందు భాగంలో నడిపిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఆహార కొరత ఉన్న సమయాలలో గోడౌన్లో ఏర్పాటుచేసి పేదలకు అండగా నిలిచిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతి ఉపాధ్యక్షులు బొంత యేసుదాసు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు తొరటి ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతియ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగ్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాదిగ, జిల్లా నాయకులు కిష్టాపూర్ మాదిగ, తిరివిది బాబు మాదిగ, ఒంగోలు ఇన్చార్జ్ ఎమ్మెస్పీ కలల దండోరా ఎడిటర్ అంగలకుర్తి ప్రసాద్ మాదిగ, ఎంయుఎఫ్ జిల్లా అధ్యక్షులు కత్తి ఐజాక్ మాదిగ, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు తమ్ములూరి కిషోర్ మాదిగ, ఎంఇఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కిబొయిన కోటి మాదిగ , ఎం.నిరంజన్ మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు నరసయ్య మాదిగ, పాలెపోగు బాబురావు మాదిగ, ప్రకాశం జిల్లా లీగల్ అడ్వైజర్ ఎంఎఫ్ నాయకులు శ్యామ్ మాదిగ, తేల్ల వెంకటేశ్వర్లు మాదిగ, బుట్టు సాల్మన్ మాదిగ, మల్లవరం చిట్టి మాదిగ, పాటిబండ్ల జకరయ్య మాదిగ, కిరణ్ మాదిగ, వంశీ మాదిగ, బొమ్మల అంకయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

**కెవిపియస్ ఆధ్వర్యంలో.....**

కెవిపిఎస్ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ వద్ద ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని సంఘ సంస్కర్త దళిత నాయకుడు అయిన డాక్టర్ బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు, పూలమాలవేసి ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్, జిల్లా ఉపాధ్యక్షులు వి.మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

**మాదిగ జనసేవా సమితి ఆధ్వర్యంలో...........**

కేంద్ర ప్రభుత్వ మాజీ మంత్రి బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా జిల్లా మాదిగ జనసేవా సమితి ఘనంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యంఐఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.వెంకటేశ్వర్లు, కార్యదర్శి అమ్మయ్య, అధ్యక్షులు చావల బాలకోటయ్య, నాగేశ్వరరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.